# స్వేచ్ఛా వాణిజ్యం బలోపేతం



ఇష్టారీతిగా వ్యవహరిస్తూ అన్ని దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల సుత్తితో మోదుతున్న వేళ ఆసియాన్ దేశాలతో బంధంపై భారత్ దృష్టిసారించింది. ఆసియాన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం బలోపేతమే లక్ష్యంగా భారత్ ముందుకెళ్తుందని ప్రధాని మోదీ ప్రకటించారు. అనిశ్చిత పరిస్థితుల్లోనూ ప్రపంచ సుస్థిరతకు, ప్రగతికి భారత్-ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం శక్తివంతమైన పునాదిగా మారుతోందని మోదీ వ్యాఖ్యానించారు.


APTEL 2009/31957

NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త **తెలుగు దినపత్రిక**

neelagirivartha@gmail.com


## శ్రీనివాసా అంటే.. '2 వేల మంది' పలికారు..



కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం మల్కాపూర్ శివారులోని ఓ ఫంక్షన్ హాలు.. ఆదివారం అక్కడ నిర్వహించిన ఓ సమ్మేళనానికి రెండు వేల మంది హాజరయ్యారు. అందరి నుదుటన తిరునామాలు. శ్రీనివాసా.. అని పిలిస్తే వారంతా ముక్తకంఠంతో పలికారు. ఎందుకంటే అందరి పేరూ అదే. 'శ్రీనివాస్' పేరున్న వారందరినీ ఏకతాటిపైకి తీసుకురావాలన్న సంకల్పంతో కరీంనగర్‌కు చెందిన వూటుకూరి శ్రీనివాస్‌రెడ్డి 2023లో 'తెలంగాణ శ్రీనివాసుల సేవాసంస్థ'ను ప్రారంభించారు. చిన్న వాట్సప్ గ్రూపుతో మొదలైన ఈ ఉత్సాహం రెండేళ్లలో వేల మందికి విస్తరించింది. తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లో శ్రీనివాస్ పేరున్న సుమారు 36,000 మంది తెలుగు వారిని 46 వాట్సప్ గ్రూపుల ద్వారా ఏకం చేశారు. ఆదివారం నాటి సమ్మేళనానికి 2 వేల మంది హాజరయ్యారు.


తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | సోమవారం, 27 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 60 | పేజీలు 12 | వెల : 5/-




# డిప్యూటీ సీఎం పేషీలో 8 వేల ఫైళ్ళు

## గాడిలో పడని ప్రభుత్వ ఆర్థికశాఖ

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నుంచి ఇదే తంతు అన్న చర్చ

- పెండింగ్ బకాయిలు చెల్లించాలని విక్రమార్క పేషీ చుట్టూ చక్కర్లు
- ఇప్పటికే 2 సార్లు ఉద్యోగ సంఘాలు ఆందోళనకు పిలుపు
- ఆత్మహత్య చేసుకుంటామని రిటైర్డు ఉద్యోగులు అల్టిమేటం
- చెప్పనలవిగాని చిన్న కాంట్రాక్టర్ల గోస
- ఛాంబర్ ముందే ఆందోళనల పర్వం
- గత రెండు నెలలుగా కాలేజీల యాజమాన్యం ఫీజుబకాయిల కోసం ఒత్తిడి
- అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్నారనే విమర్శలు
- కమీషన్లు ఇచ్చిన వారికే బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు


>02


# బీఆర్ఎస్‌కు మళ్లీ గుర్తుల గుబులు..







హైదరాబాద్, నీలగిరివార్త: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. నామినేషన్ల విత్‌డ్రా ముగిసిన అనంతరం బరిలో నిలిచిన 58 మంది అభ్యర్థులకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తాజాగా ఎన్నికల గుర్తులను కేటాయించింది. దీంతో అభ్యర్థులంతా తమ ప్రచారాన్ని వేగవంతం చేసే ప్రయత్నాల్లో మునిగితేలుతున్నారు. అయితే ఈసీ కేటాయిం చిన గుర్తులు ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో, ముఖ్యంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శ్రేణుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. తమ సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్‌కు.. గతంలో మాదిరిగానే ఈ ఉప ఎన్నికలోనూ గుర్తుల టెన్షన్ తప్పేలా లేదు. బీఆర్ఎస్ ఎన్నికల గుర్తు అయిన కారును పోలిన సింబల్స్ పలు స్వతంత్ర అభ్యర్థులకు, చిన్న పార్టీలకు కేటాయించడం ఆ పార్టీని కలవరపెడుతోంది. ముఖ్యంగా రోడ్ రోలర్, చపాతీ మేకర్ వంటి గుర్తులు తమ ఓట్లను గల్లంతు చేస్తాయనే భయం బీఆర్ఎస్ నాయకుల్లో ఉంది. గతంలో జరిగిన చాలా ఎన్నికల్లో కారు గుర్తును పోలిన సింబల్స్ కారణంగా వృద్ధ ఓటర్లు, దృష్టిలోపం ఉన్నవారు తికమకపడి తప్పుడు గుర్తుకు ఓటు వేశారని, దానివల్ల తమకు నష్టం జరిగిందని బీఆర్ఎస్ నేతలు చాలా కాలంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే రోడ్ రోలర్,


-మిగతా 2లో


# కొందరు ఎమ్మెల్యేలకూ డీసీసీ పీఠాలు!

కొన్ని చోట్ల కార్పొరేషన్ ఛైర్మన్లకూ ఇచ్చే అవకాశం

### అత్యధికంగా కొత్త తరానికే పగ్గాలు

జూబ్లీహిల్స్‌లో మంచి మెజార్టీతో గెలుస్తాం

'మంత్రుల పంచాయితీ'పై కేసీ.. సీఎంను అడిగారేమో తెలియదు..

కవిత పూర్తి నిజాలు చెప్పాలి.. ఆమె ఎవరో వదిలిన బాణం కావచ్చు

### ఢిల్లీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యలు



హైదరాబాద్, నీలగిరివార్త:ఢిల్లీ: "జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ మంచి మెజార్టీతో గెలుస్తుంది. ఆ నియోజకవర్గంలో 70% ప్రాంతంలో మురికివాడలు, మధ్యతరగతి ఆవాసాలే ఉన్నాయి. అక్కడి ప్రజలంతా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందుతున్నారు. మా అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు 15 ఏళ్లుగా ప్రజలతో సత్సంబంధా లున్నాయి. కాంగ్రెస్‌ను బలపరిస్తే ప్రజలకు సంక్షేమం సంపూర్ణంగా అందుతుంది" అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నా రు. డీసీసీ అధ్యక్షుల ఎంపికపై చర్చించేందుకు ఢిల్లీకొచ్చిన ఆయన ఆదివారం తెలంగాణభవన్‌లో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ వివిధ అంశాలపై


-మిగతా 2లో




## రమ్యశ్రీ త్యాగానికి సెల్యూట్..!

ఆరుగురి జీవితాల్లో వెలుగులు..

తెలంగాణ: మానవత్వం, దాతృత్వం మూర్తీభవించిన అద్భుత ఘట్టం హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. కేవలం 28 ఏళ్ల చిన్న వయసులోనే బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటించబడిన ఓ గృహిణి.. అవయవ దానం ద్వారా ఏకంగా ఆరుగురు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితా లకు కొత్త వెలుగును ప్రసాదించారు. అబ్దుల్లాపూ ర్‌మెట్ మండలం బాటసింగారం గ్రామానికి చెందిన బండిగారి రమ్యశ్రీ అనే గృహిణి ఈ అరు దైన దాతృత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.



## బస్సు ప్రమాదంలో ఇద్దరి మీద కేసు నమోదు

కర్నూలు: జిల్లా, చిన్న టేకూరు వద్ద చోటు చేసుకున్న బస్సు యాక్సిడెంట్‌లో 19 మంది చనిపోయిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరీ ట్రావెల్స్ బస్సు.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయ్యారు. తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ప్రమాదానికి కారణమైన బైకర్ శివశంకర్ మీద కేసు నమోదు అయ్యింది.



## ఛత్తీస్‌గఢ్‌లో 21 మంది మావోయిస్టుల లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల లొంగుబాటు ప్రక్రియ కొనసాగుతోంది. కాంకేర్ జిల్లాలో ఆదివారం 21 మంది మావోయిస్టులు 18 ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరంతా మావోయిస్టు పార్టీ నార్త్ సబ్ జోనల్ బ్యూరో పరిధిలోని కున్వేమరి, కిస్కోడో ఏరియా కమిటీకి చెందిన వారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజినల్ కమిటీ సభ్యులు-(డీవీసీఎం), 9 మంది ఏరియా కమిటీ సభ్యులు-(ఏసీఎం), 8 మంది పార్టీ కమిటీ సభ్యులతో పాటు డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేశ్ సైతం ఉన్నారు. వీరిలో 13 మంది మహిళలు, 8 మంది పురుషులు ఉన్నారు. మూడు ఏకే-47 రైఫిల్స్‌తోసహా మొత్తం 18 ఆయుధాలతో ముకేశ్ నేతృత్వంలో తడోకీ పోలీసుస్టేషన్ ప్రాంతంలోని చోటేథానా అడవులకు వీరంతా చేరుకున్నారు. అక్కడ నుంచి పోలీసులు భారీ భద్రత నడుమ ప్రత్యేక వాహనాల్లో అంటగఢ్‌కు తీసుకొచ్చారు. ఒకటి, రెండ్రోజుల్లో వీరి లొంగుబాటును అధికారికంగా చూపనున్నారు. ఈ విషయాన్ని ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్‌శర్మ వెల్లడించారు.




ఈ నెల 27న ఈసీ ప్రెస్‌మీట్..

## దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'పై కీలక ప్రకటన!

హైదరాబాద్, నీలగిరివార్త: బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఈ నెల 27న సాయంత్రం 4.45 గంటలకు మీడియా సమావేశం నిర్వహించను న్నట్లు వెల్లడించింది. తొలిదశలో భాగంగా 10-15 రాష్ట్రాల్లో 'ఎస్ఐఆర్' నిర్వహణపై సోమవారం ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు సమాచా రం. వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలు ఈ జాబి తాలో ఉన్నట్లు తెలుస్తోంది.'ఎస్ఐఆర్' కార్య క్రమానికి రాష్ట్రాల సీఈవోలు సన్నద్ధం కావాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. ఢిల్లీలో నిర్వహించిన సీఈవోల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఈ మేరకు సూచనలు జారీ చేశారు. 'ఎస్ఐఆర్'పై అనుమానాలను నివృత్తి చేశారు. అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో పరిస్థితులను తెలుసుకున్నారు. దేశంలోని చాలావరకు రాష్ట్రాలు 2002-04 మధ్యకాలంలో ఓటరు జాబితాల సమగ్ర సవరణ చేపట్టాయి.



## మరో స్లీపర్ బస్సులో మంటలు..

### ప్రయాణికులు సురక్షితం

ఆగ్రా-లఖ్‌నవూ ఎక్స్‌ప్రెస్‌వేపై మరో ప్రైవేటు బస్సు లో మంటలు చెలరేగాయి. ఢిల్లీ నుంచి లఖ్‌నవూ మీదుగా గోండా ప్రాంతానికి వెళ్తున్న ఏసీ స్లీపర్ బస్సులో రెవ్రి టోల్ ప్లాజా సమీపంలో ఆదివారం మంటలు చెలరేగాయి. తెల్లవారుజా మున 4:45 గంటల ప్రాంతంలో టోల్ ప్లాజాకు 500 మీటర్ల ముందు బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన ట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ ప్రయాణి కులందరినీ కిందకు దించేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమా చారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని.. మంటలు ఆర్పివేశారు. బస్సులో ఉన్న దాదాపు 39 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. మొదట బస్సు చక్రంలో ప్రారంభమైన మంటలు వాహనం లోని మిగిలిన భాగాలకు వ్యాపించినట్లు డ్రైవర్ జగత్ సింగ్ తెలిపాడు. ప్రమాదం విషయం తెలుసుకున్న ప్రైవేటు బస్సు యాజమాన్యం ప్రయాణికులకు మరో బస్సును ఏర్పాటు చేసింది. బస్సుకు మంటలు అంటుకోవడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## టీటీడీ పరకామణి వ్యవహారం కోట్లాది భక్తులను కలిచివేసింది

### బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు



హైదరాబాద్, నీలగిరివార్త: టీటీడీలో వెలుగుచూసిన పరకామణి వ్యవహారం దేశవ్యా ప్తంగా కోట్లాది భక్తులను తీవ్రంగా కలిచివేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. దేవస్థానం పట్ల ప్రజల విశ్వాసం, ఆధ్యాత్మికత, భక్తి అన్నీ ఈ వ్యవహారంలో దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఈ ఘటనను చిన్నదిగా చూడడం తప్పు అని స్పష్టం చేస్తూ, ఇది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే


-మిగతా 2లో




## మొంథా తుపాను.. చంద్రబాబు కీలక ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్: మొంథా తుపాను ఆంధ్రప్రదేశ్ వైపు దూసుకొ స్తుంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నేటి నుంచి బుధవారం వరకు భారీ వర్షాలు కురుస్తా యని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ నెల 28న తుపాను కాకినాడ సమీపంలో తీరం దాటుతుందని తెలిపారు. ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొంథా తుపాను నేపథ్యంలో అధికారు లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపానును ఎదుర్కోవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లిన వారిని వెనక్కి రప్పించాలని తెలిపారు. దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, 'మొంథా' తుఫాన్ ముప్పు నేపథ్యంలో అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపానును ఎదుర్కోవడానికి అధికారు లంతా సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.



## రెవెన్యూ భూములు అటవీ భూములుగా మారనున్నాయి..

### 427 ఎకరాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, నీలగిరివార్త:ప్రాజెక్టుల నిర్మాణాల్లో ముంపునకు గురైన అటవీ భూములకు ప్రత్యామ్నయంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ భూములను కేటాయించింది. అటవీ శాఖకు బదలాయించిన భూములను అటవీ శాఖ భూములుగా గుర్తిస్తూ


-మిగతా 2లో


## ఇందిరమ్మ ఇండ్లు బిల్లుల చెల్లింపుల్లో మార్పులు..

మంత్రి పొంగులేటి విజ్ఞప్తి




>02

# కొందరు ఎమ్మెల్యేలకూ డీసీసీ పీఠాలు!

మొదటి పేజీ తరువాయి

స్పందించారు. ఆ వివరాలు ఇలా...

**ఎమ్మెల్యేలకు డీసీసీ.. జోడు పదవుల కిందికి రాదు..**

- "ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన నియోజకవర్గంలో జాబ్‌మేళా కారణంగా.. డీసీసీలపై ఏఐసీసీ నాయకులతో సమావేశానికి రాలేకపోయారు. ఆయన తన అభిప్రాయాన్ని ప్రత్యేకంగా అధిష్ఠానానికి పంపుతారు. ఏఐసీసీ మార్గదర్శకాల ప్రకారం 50%కి పైగా పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కుతాయి. ఇందులో అత్యధికంగా కొత్త తరం నాయకులే వస్తారు. కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లనూ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీమణి, ఎమ్మెల్యే పద్మావతి డీసీసీ పదవికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. ఇలాంటి పేర్లపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. వారిద్దరూ 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నందున ఒకే కుటుంబానికి రెండు పదవులన్న సిద్ధాంతం వర్తించదు. కోమటిరెడ్డి సోదరులు కూడా అంతే. ఎమ్మెల్యేలకు డీసీసీ ఇవ్వడం.. జోడు పదవుల కిందికి రాదు. ప్రస్తుతం ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేల పేర్లు డీసీసీలకు పరిగణనలో ఉన్నాయి.
- బీసీలకు మేం పార్టీపరంగా 42% సీట్లు ఇచ్చినా.. ప్రత్యర్థి పార్టీలు ఇవ్వకపోతే దానికి విలువ ఉండదు. అందుకే రిజర్వేషన్లకు చట్టబద్ధత కోసం పోరాడుతున్నాం. మధ్యప్రదేశ్‌లో 72% రిజర్వేషన్లు అమలు చేస్తామంటున్న భాజపా.. రాష్ట్రంలో ఎందుకు అడ్డుపడుతోందో తెలియదు.

**అందరం హైకమాండ్ రాడార్‌లో ఉన్నాం..**

- మంత్రుల పంచాయితీ గురించి కేసీ వేణుగోపాల్.. సీఎంను అడిగారేమో నాకు తెలియదు. కొండా సురేఖ కుమార్తె కులాల గురించి మాట్లాడటం సరికాదు. ఆమె మాటలను పట్టుకుని కేటీఆర్, హరీశ్‌రావు మా పార్టీని నోటికొచ్చినట్లు విమర్శించారు. పోలీసులు సుమంత్ అనే వ్యక్తిని వెతికే క్రమంలో కమ్యూనికేషన్ గ్యాప్ కారణంగానే అక్కడికి వెళ్లారు తప్ప.. మంత్రి సురేఖ ఇంటిని లక్ష్యంగా చేసుకోలేదు. అది మంత్రి అధికార నివాసం కాదు. ఈ వివాదంపై అధిష్ఠానానికి వివరణ పంపాం. నాతో సహా అందరూ హైకమాండ్ రాడార్‌లో ఉన్నారు. ఎవరు తప్పు చేసినా చర్యలుంటాయి.

**మెట్రోను పట్టించుకోని కిషన్‌రెడ్డి, సంజయ్**

- మతపరమైన వివాదాలతో తప్ప.. సొంతంగా చేసిన పనులు చెప్పి ఓట్లు అడిగే సత్తా భాజపాకు లేదు. మెట్రో రైలు ప్రాజెక్టు హైదరాబాద్‌కు ఎంతో అవసరమైనా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దాని గురించి మాట్లాడటం లేదు. తమిళనాడులో రాష్ట్ర సమస్యలపై అన్ని పార్టీలూ ఒక్కటై పోరాడుతున్నాయి. కానీ మన దగ్గర అలాంటి ధ్యాస లేదు. గుజరాత్‌లోని భాజపా ప్రభుత్వం సబర్మతి ఆధునికీకరణలో ఇళ్లు కోల్పోయిన వారికి ఎలాంటి పునరావాసం కల్పించలేదు. కానీ మేం మూసీ ఆధునికీకరణలో నిర్వాసితులయ్యే వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వడానికి సిద్ధమయ్యాం. దీనికి కేంద్రం రూపాయి కూడా ఇవ్వడం లేదు.
- మద్యం హోలోగ్రామ్‌కి సంబంధించి 2017 నుంచి ఒకే కాంట్రాక్టర్ ఎలా కొనసాగుతున్నారో ఐఏఎస్ అధికారి రిజ్వీ సమాధానం చెప్పాలి. నిబంధనల ప్రకారం మంత్రి లేఖ రాసినప్పుడు అధికారి సమాధానం చెప్పాల్సిందే.
- రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అప్పట్లో అంత ఉదాసీనంగా మాట్లాడకపోయి ఉంటే బనకచర్ల జీవోనే వచ్చేది కాదు. ఎమ్మెల్సీ కవిత పాదయాత్ర చేస్తే స్వాగతిస్తాం. భారాస పాలనలో జరిగిన అన్యాయాలపై ఆమె సగం సగం కాకుండా పూర్తి నిజాలు చెప్పాలి. ఆమె కూడా ఎవరో వదిలిన బాణం కావొచ్చని నా అనుమానం" అని మహేశ్‌గౌడ్ అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు' బిల్లుల చెల్లింపుల్లో మార్పులు..

## లబ్ధిదారులు మంత్రి పొంగులేటి విజ్ఞప్తి

**హైదరాబాద్, నీలగిరివార్త:** ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో స్వల్ప మార్పులు చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నాలుగు విడతలుగా అందజేస్తున్న బిల్లుల చెల్లింపుల ప్రక్రియలో స్వల్ప మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం (ఐహెచ్‌హెచ్‌ఎల్) పనులను చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున ఈ మార్పు అనివార్యమైందని ఆయన తెలిపారు. కేవలం చెల్లింపుల షెడ్యూల్‌లో మాత్రమే మార్పులు జరుగుతాయని.. లబ్ధిదారులకు మంజూరు చేసే రూ.5 లక్షల మొత్తంలో ఎలాంటి మార్పు ఉండదని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బేస్‌మెంట్ వరకూ నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ వరకు వచ్చిన తరువాత మరో రూ.లక్ష విడుదల చేస్తున్నారు. అలాగే.. ప్రస్తుతం రూఫ్ పూర్తయిన తర్వాత లబ్ధిదారులకు రూ.2 లక్షలను చెల్లిస్తున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కలుగుతున్న లబ్ధి (90 రోజుల పనిదినాలమొత్తం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం నిమిత్తం నిర్దేశించిన మొత్తం) వారి ఖాతాల్లోకే నేరుగా జమ అవుతుంది. ఈ నేపథ్యంలో లబ్ధిదారులు ఇంటి శ్లాబ్ వేసిన తర్వాత చెల్లించే మొత్తాన్ని రూ.1.40 లక్షలుగా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి వివరించారు. ఇకపై శ్లాబ్ పూర్తయిన తర్వాత రూ.1.40 లక్షలను మాత్రమే



లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని, మిగిలిన మొత్తాన్ని (రూ.60 వేలను) కూడా లబ్ధిదారుల ఖాతాల్లో ఉపాధి హామీ పథకం కింద అందజేస్తారని తెలిపారు. అలాగే ఇంటి నిర్మాణం పూర్తయిన తరువాత మిగిలిన లక్ష రూపాయలను విడుదల చేస్తారు. పరిపాలనా సౌలభ్యం రీత్యా ఈ మార్పులు అనివార్యం అయ్యాయని, లబ్ధిదారులు ఈ మార్పును గమనించి సహకరించాలని ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# బీఆర్‌ఎస్‌కు మళ్లీ గుర్తుల గుబులు..

మొదటి పేజీ తరువాయి

చపాతీ మేకర్, సోప్ బాక్స్, కెమెరా వంటి సింబల్స్‌ను రద్దు చేయాలని గతంలో ఈసీకి విజ్ఞప్తి కూడా చేశారు. కానీ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాజాగా కేటాయించిన గుర్తుల్లో మళ్లీ అవే సింబల్స్ కనిపించడంతో బీఆర్‌ఎస్ టెన్షన్ రెట్టింపైంది. బ్యాలెట్ పేపర్‌లో గుర్తుల స్థానాలను పరిశీలిస్తే... బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి (కమలం) మొదటి స్థానం, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు (హస్తం) రెండో స్థానం, బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌కు (కారు) మూడో స్థానం కేటాయించారు. అయితే ఇదే ఈవీఎం యూనిట్‌లో కారు గుర్తుకు దగ్గరగా ఉండే ఇతర సింబల్స్ ఉన్నాయి. 5వ నంబర్‌లో సోప్ డిష్, 9వ నంబర్‌లో చపాతీ రోలర్, 13వ నంబర్‌లో రోడ్ రోలర్, 21వ నంబర్‌లో కెమెరా వంటి గుర్తులు ఉన్నాయి. సాధారణంగా ఒక బ్యాలెట్ యూనిట్‌పై నోటాతో సహా 16 పేర్లు ఉంటాయి. అంటే, మొదటి ఈవీఎం యూనిట్‌లోనే బీఆర్‌ఎస్ కారు గుర్తుతో పాటు దాన్ని పోలిన గుర్తులు ఉండటం వలన ఓటర్ల గందర గోళం పెరిగే అవకాశం ఉంది. ఈ గుర్తుల గండం నుంచి బీఆర్‌ఎస్ ఈ ఉప ఎన్నికలో ఎలా బయటపడుతుందో అనేది ఆసక్తికరంగా మారింది.

# టీటీడీ పరకామణి వ్యవహారం కోట్లాది భక్తులను కలిచివేసింది

మొదటి పేజీ తరువాయి

పెద్ద విషయం అని పేర్కొన్నారు. ఆదివారం నగరంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఒక వ్యక్తి నేరం చేసిన తర్వాత డబ్బు తిరిగి ఇచ్చినా, ఆ నేరం రద్దవదని, చట్టప్రకారం నేరం నేరంగానే మిగిలిపోతుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు పరకామణి లెక్కల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, కౌంటింగ్ చేసే సిబ్బంది ఎంపిక నుంచి సీసీ కెమెరాల పర్యవేక్షణ వరకు ఆధునిక టెక్నాలజీ వినియోగించాలన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి భక్తుల నమ్మకానికి సమాధానం ఇవ్వాలని, టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ ఈ విషయాన్ని ప్రజల ముందు ఉంచినందుకు ప్రశంసించారు. ఈకార్యక్రమంలో జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి, ఎల్వీ సుబ్రహ్మణ్యం, చిలుకూరు రంగరాజన్ స్వామి, జె.డి. లక్ష్మీనారాయణ ప్రసంగించారు. ఇటువంటి వ్యవహారాలను సిస్టమ్ లోపాలుగా కాకుండా భక్తుల నమ్మకానికి ద్రోహంగా పరిగణించాలని అన్నారు. భక్తుల విరాళాల వినియోగంపై పబ్లిక్ డిస్క్లోజర్ సిస్టమ్ అమలు చేయాలని సూచించారు.



# రెవెన్యూ భూములు అటవీ భూములుగా మారనున్నాయి..

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణం, మొండికుంట వాగుపై నిర్మించిన మీడియం రిజర్వాయర్ నిర్మాణంలో అటవీ శాఖ భూములు ముంపునకు గురయ్యాయి. ఈ భూమికి బదలాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరో చోటా ప్రభుత్వ (రెవెన్యూ) భూమిని కేటాయించింది. తాజాగా కేటాయించిన ఈ భూములను అటవీశాఖ భూములుగా నోటిఫై చేస్తూ అటవీ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణంలో ముంపునకు గురైన అటవీ భూమికి బదులుగా 399.02 ఎకరాల భూమిని వేరు వేరు సర్వే నెంబర్లలో, వివిధ ప్రాంతాల్లో కేటాయించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామపరిధి సర్వే నెంబర్ 61 లో మొత్తం 124.23 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అందులో నుంచి 84.27 ఎకరాల భూమిని అటవీ శాఖకు పరిహారం కింద కేటాయించారు. హనుమకొండ జిల్లా భీమదేవరంపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామ పరిధిలో సర్వే నెంబరు 340/15/2లో 30.13 ఎకరాలు, సర్వే నెంబర్ 353/14/2 లో 185.17 ఎకరాలు, సర్వే నెంబర్ 355/1/2లో 98.25 ఎకరాలు రెవెన్యూ భూమిని కేటాయించారు. ఈ భూమికి అటవీ శాఖ హద్దులు గుర్తిస్తూ రెవెన్యూ భూమి నుంచి అటవీశాఖ భూమిగా నోటిఫై చేస్తూ నోటిఫికేషన్ ను జారీ చేసింది. ములుగు జిల్లాలో మొండివాగు కుంట పై నిర్మించిన ప్రాజెక్టు నిర్మాణంలో కోల్పోయిని అటవీశాఖ భూమికి బదులుగా ములుగు జిల్లా వాజేడు మండలం లక్ష్మీపురం గ్రామం సర్వే నెంబర్ 50/2 లో ఉన్న 28.20 ఎకరాల ప్రభుత్వ భూమిని అటవీశాఖకు బదలాయించారు. ఈ భూమి అటవీ భూమిగా గుర్తిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ భూమి తాలుకు సంబంధించిన సమగ్ర వివరాలు పేర్కొంటూ, సరిహద్దులు ఏర్పాటు చేశారు. అక్షాంశాలు, రేఖాంశాలను గుర్తించారు. ఈ భూములకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని అటవీశాఖ సంబంధిత జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది.



# గోమాత మత విశ్వాసం కాదు

## కేంద్ర మండి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, నీలగిరివార్త:** గోసంతతిని కాపాడుకోవడం మత విశ్వాసం కాదని, గోవును కాపాడితే ప్రకృతిని కాపాడినట్లేనని, ప్రకృతిని కాపాడితే మన భవిష్యత్తును కాపాడినట్లేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇస్లాంలోనూ కొందరు మత పెద్దలు గోవును పక్కన పెట్టుకుని నమాజ్ చేసిన దృశ్యాలను తాను చూశానని పేర్కొన్నారు. ఆదివారం నారాయణగూడ కేఎంఐటీ ఇంజనీరింగ్ కాలేజీలు, తెలంగాణ గో సేవా విభాగం ఆధ్వర్యంలో గోవు పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజానం"పై రాష్ట్ర స్థాయి పరీక్షలు నిర్వహించారు. విజేతలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరాలు, పట్టణాల్లోకే కాకుండా గ్రామాల్లోకి కూడా పాల ప్యాకెట్లు, పాల పౌడర్ డబ్బాలు, ప్యాకేజ్డ్ మిల్క్ ప్రొడక్ట్స్ అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. నూటికి 90 శాతం మంది వాటిపైనే ఆధారపడి జీవించే పరిస్థితిలోకి వచ్చారని లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు తినే తిండి, తాగే నీళ్ల వరకు అన్నీ కలుషితం అయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన ధర్మం, మన జీవన విధానాన్ని మర్చిపోయి విదేశీ సంస్కృతి, జీవన విధానానికి అలవాటు పడటమే ప్రధాన కారణం. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే మన భవిష్యత్ తరాల మనుగడే ప్రమాదంలోకి వెళ్లే అవకాశముంది. భారతీయ మూలాలపై నేటి తరానికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.గోవు పేడ పొలాలకు ఎరువుగా పనిచేసి నేల సారాన్ని పెంచుతుందన్నారు. బయో గ్యాస్ తయారీకి ఉపయోగపడుతుంది. పిడకలు కాల్చినప్పుడు వాయు కాలుష్యం తగ్గుతుంది. పేడతో ఇళ్లు పూయడం వలన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. గోమూత్రం అనేక వైరస్‌లను చంపే గుణాలు కలిగి ఉందన్నారు. ప్రభుత్వాలు గోమాత పేరుతో పథకాలు ప్రకటిస్తాయని అవి కాగితాలకే పరిమితమైందని, కొందరైతే గోమాత సంరక్షణను కేవలం మతపరమైన అంశంగా చూస్తున్నారు. గోవును కోల్పోతే ఏమవుతుందో కూడా ఆలోచించడం లేదు. గోవు లేకపోవడంతో రైతులు రసాయన ఎరువులకు బానిసలయ్యారు. భూమాతను, సమస్త ప్రకృతిని కాపాడే గోమాతను విస్మరించి రోడ్డు పాల్జేయడం అంతకంటే ఘోరం ఉండదన్నారు. గోవులను కాపాడేందుకు మోడీ ప్రభుత్వం రాష్ట్రీయ గోకుల్ మిషన్, నేషనల్ మిషన్ అన్ నాచురల్ ఫామింగ్, లైవ్ స్టాక్ హెల్త్ అండ్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ , నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ డైరీ డెవలప్మెంట్, నేషనల్ అనిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ లాంటి పథకాలతో గోవుల సంతతి పెరిగేటట్లుగా చేస్తుందన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల ఉత్పత్తులపై సున్నా శాతం జీఎస్టీ విధించినట్లు పేర్కొన్నారు.

# స్వేచ్ఛా వాణిజ్యం బలోపేతం

ఇష్టారీతిగా వ్యవహరిస్తూ అన్ని దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల సుత్తితో మోదుతున్న వేళ ఆసియాన్ దేశాలతో బంధంపై భారత్ దృష్టిసారించింది. ఆసియాన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం బలోపేతమే లక్ష్యంగా భారత్ ముందుకెళ్తుందని ప్రధాని మోదీ ప్రకటించారు. అనిశ్చిత పరిస్థితుల్లోనూ ప్రపంచ సుస్థిరతకు, ప్రగతికి భారత్%–%ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం శక్తివంతమైన పునాదిగా మారుతోందని మోదీ వ్యాఖ్యానించారు. మలేసియాలోని కౌలాలంపూర్ నగరంలో ఆదివారం ప్రారంభమైన ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో మోదీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ శాంతిభద్రతలకు ఉగ్రవాదం పెను ముప్పుగా పరిణమించిందని, దీనిని ఎదుర్కొనేందుకు అందరం సమైక్యంగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందని మోదీ అన్నారు. ఆసియాన్%–%ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్(ఏఐటీఐజీఏ)ను వీలైనంత త్వరగా సమీక్షించాలని మోదీ అభిలషించారు.

# డిప్యూటీ సీఎం పేషీలో 8 వేల ఫైళ్ళు

**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త:** ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేషీలో సుమారు 8వేల ఫైళ్ళు మూలుగుతున్నాయనే చర్చ సచివాలంలో జోరుగా సాగుతున్నది. ఒక నెల రెండు నెలలు కాదు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నుంచి ఇదే తంతు అని అంటున్నారు. పెండింగ్ బకాయిలు చెల్లించాలని రిటైర్డు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, చిన్న కాంట్రాక్టర్లు సచివాలయంలోని విక్రమార్క పేషీ చుట్టూ తిరుగుతున్నారు. తెలంగాణ కోసం బలిదానమైన శ్రీకాంతాచారి మాదిరి తాము కూడా ఆత్మహత్య చేసుకుంటామని కొందరు రిటైర్డు ఉద్యోగులు అల్టిమేటం కూడా ఇచ్చి వెళ్తున్నారు. గతంలో చిన్న కాంట్రాక్టర్లు తమ బకాయిలు చెల్లించడం లేదని ఛాంబర్ ముందే ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. కమీషన్లు ఇచ్చిన వారికే బకాయిలు ఇస్తారా, తమకు డబ్బులు ఇవ్వరా అంటూ పేషీ ఉద్యోగులను సైతం నిలదీస్తున్నట్లు సచివాలయంలో ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి బిల్లుల చెల్లింపులో పక్షపాతం ప్రదర్శిస్తున్నారు. కమీషన్లు ఇచ్చిన వారికే బిల్లులు మంజూరు చేస్తున్నారని, మిగతావారికి పక్కన పెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. అసెంబ్లీలో కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ 15 శాతం కమీషన్ తీసుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. కమీషన్లు తీసుకుని బిల్లులు పాస్ చేయడం ఏంటని ఆయన నిలదీసిన విషయం విదితమే. ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా ఇంత వరకు ఆర్థికశాఖ ను సరిచేయలేదు. బకాయిలు చెల్లించాలని ఇప్పటికి రెండుసార్లు ఉద్యోగ సంఘాలు ఆందోళనకు పిలుపునిచ్చాయి. ప్రతి నెలా కొంత మొత్తం చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు కావడం లేదని సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. బడా కాంట్రాక్టర్లు, కమీషన్లు ఇచ్చేవారికే నిధులు మంజూరు చేస్తున్నారని, ఉద్యోగులను పట్టించుకోవడం లేదని అంటున్నారు.సంగారెడ్డి లోని తెలంగాణ గ్రౌండ్ వాటర్ డిపార్ట్ మెంట్ ఉద్యోగం చేసి, పదవీ విరమణ చేసిన పీ.సత్యనారాయణ కొన్ని నెలల నుంచి సచివాలయం చుట్టూ తిరుగుతున్నారు. హైకోర్టు ఆదేశం ప్రకారం తనకు రావాల్సిన జీతం బకాయిలు, ఫించన్ ఖరారు చేయాలని ఆయన సచివాలయంలో ఆర్థిక శాఖ చుట్టూ తిరుగుతున్నారు. హైకోర్టు ఆదేశాలు ఉండడంతో పరిష్కరించే అధికారం డిప్యూటీ సీఎం కు ఉండడంతో సత్యనారాయణ ఫైలును ఆయన పేషీకి పంపించారు. ఎనిమిది నెలలు అవుతున్నా ఇంత వరకు పరిష్కారానికి నోచుకోలేదు. సత్యనారాయణ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో లేఖ రాశారు. ఉద్యోగ విరమణ చేశారని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించి న్యాయం చేయాల్సిందిగా కోరారు. అయినా డిప్యూటీ సీఎం నుంచి ఎలాంటి స్పందన లేదు. గత నెల బేగంపేటలోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ప్రజా వాణిలో సత్యనారాయణ వినతి పత్రం అందచేశారు. తనను కొన్ని ప్రత్యేక కారణాలతో ఉద్యోగం నుంచి తొలగించారని, తిరిగి విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. ఫైలును తమ శాఖ సకాలంలో పరిష్కరించకపోవడంతో పదవీ విరమణ జరిగిందని, దీనిపై నిర్ణయం తీసుకోవాలంటూ ఆర్థిక శాఖకు ఫైలు పంపించారన్నారు. ఏడాది కాలం దాటినా ఫైలుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఫించన్ ఏ తేదీ నుంచి ఇవ్వాలనే దానిపై స్పష్టత ఇవ్వాలని కోరగా, ఆర్థిక శాఖ అధికారులు సదరు ఫైలును డిప్యూటీ సీఎం మల్లు భట్టి పేషీ కి పంపించారు.

ఇక అక్కడి నుంచి ఆ ఫైలుకు కదలిక లేదని, మోక్షం లభించడం లేదని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు సత్యనారాయణ వినతి పత్రంలో తెలిపారు.

చిన్న కాంట్రాక్టర్ల గోస చెప్పనలవిగా ఉన్నది. గత ప్రభుత్వంలో పూర్తి చేసిన పనులకు ఇంకా డబ్బులు చెల్లించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుత ున్నారు. కొద్ది నెలల క్రితం సచివాలయంలోని మల్లు భట్టి విక్కమార్క ఛాంబర్ ముందు ధర్నా కూడా చేశారు. వీళ్లకు చెల్లించే బకాయిలు రూ.1 వేయి కోట్ల లోపే ఉన్నాయని అప్పట్లో అంచనా వేశారు. వారికి కూడా ఇప్పటి వరకు బకాయిలు చెల్లించలేదు. ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు కూడా రెండు నెలలుగా ప్రభుత్వంపై ఫీజు బకాయిల కోసం ఒత్తిడి చేస్తున్నాయి. డిప్యూటీ సీఎం ఇచ్చిన హామీ కూడా అమలు చేయడం లేదని, మీరే న్యాయం చేయాలంటూ యాజమాన్యాలు ప్రతిపక్ష నాయకుల చుట్టూ తిరుగుతున్నాయి. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి తమకు ఫీజు బకాయిలు ఇప్పించాలని కోరుతున్నారు. ఇక రిటైర్డు ఉద్యోగుల బాధ వర్ణనాతీతంగా ఉంది. రిటైర్మెంట్ బెన్ఫిట్స్ రెండేళ్లు దాటినా ఇవ్వడం లేదని, ఎలా బతకాలని వారు ఆర్థిక శాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు.

ప్రతి నెలా పొదుపు చేసిన డబ్బులు కూడా ఇవ్వకుండా సతాయిస్తున్నారని, ఇది న్యాయమేనా అని నిలదీస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బకాయిలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే తగిన శాస్తి చేశారని కొందరు ఆడిపోస్తున్నారు. బకాయిల ఫైళ్ళు పైవారికి పంపడం వరకు తమ బాధ్యత అని, మంజూరు చేసే అధికారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి చేతుల్లో ఉంటుందని ఆర్థిక శాఖ ఉద్యోగులు సర్దిచెప్పలేక అవస్థలు పడుతున్నారు. బకాయిలు ఇవ్వకుండా ఇలాగే నిర్లక్ష్యం చేస్తే తెలంగాణ కోసం అసువులు బాసిన శ్రీకాంతా చారి మాదిరి బలిదానం చేసుకుంటామని కొందరు రిటైర్డు ఉద్యోగులు హెచ్చరికలు చేసి వెళ్తున్నారు. తాము చేసిన హెచ్చరికను డిప్యూటీ సీఎం కు తెలియచేయాలని ఆర్థిక శాఖ అధికారులకు స్పష్టం చేస్తుండడం గమనార్హం. ఇలా ఒకటి రెండు వర్గాలే కాకుండా అన్ని వర్గాల వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారనే విమర్శలను ఆర్థిక శాఖ మూటగట్టుకున్నది

# జూబ్లీహిల్స్‌లో మీ నాటకాలు నడవవు..

## హరీశ్‌రావుపై ఎంపీ చామల కిరణ్ కుమార్ ఫైర్

**హైదరాబాద్, నీలగిరివార్త:** ఎవరి గూబ గుయ్యి అంటుందో.. హరీశ్‌రావుకి తొందరలోనే తెలుస్తుందని, ఎన్నికలు వచ్చాయి అని ఆయన పనికిరాని మాటలు మాట్లాడుతు న్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఉపఎన్నిక అంటే హరీశ్ రావుని ట్రబుల్ షూటర్ అని డబ్బా



కొట్టేవాళ్ళు అని, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఎంత డబ్బు పెట్టారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. జూబ్లీహిల్స్‌లో కూడా అదే చేద్దాం అనుకున్నారు కానీ, మీ నాటకాలు నడవవు అని ఫైర్ అయ్యారు. ఆదివారం చామల కిరణ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లక్ష ఇల్లు ఎక్కడ కట్టారు? ఎవరికిచ్చారు? హరీశ్ రావు చెప్పాలని, అధికారాన్ని చేతిలో పెట్టుకొని ఇష్టానుసారంగా నాళాలను చెరువులని కబ్జాలు చేశారని ఆరోపించారు.చిన్న వాన పడితే హైదరాబాద్‌లో తిరగలేని పరిస్థితి నెలకొన్నది, దానికి కారణం ఎవరు అని చామల ప్రశ్నించారు. నవీన్ యాదవ్ పేరు రాగానే బీఆర్ఎస్ ఇంకా గెలవదని తెలిసిపోయిందని, ఎవరు గూండాలు ఎవరు డబ్బులతో గెలవాలని చూస్తున్నారో వచ్చే నెల 11వ తారీఖు ప్రజలు నిర్ణయిస్తారని చామల కిరణ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌నేతలు సెంటిమెంట్ మీద ఓట్లు సంపాదిం చుకోవాలని చూస్తున్నారని, ప్రజలు అమాయకులు కాదన్నారు. మీ పార్టీ భూస్థాపితం కావడం పక్క అని చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. హరీశ్‌రావు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలని తప్పుదోవ పట్టించాలని చూస్తున్నావు.. నువ్వు నీ బామ్మర్దికి ఎన్నికల ఫలితాలే చెంప చెల్లుమనేలా చేస్తాయని ఆయన అన్నారు.

# చాదర్?ఘాట్ కాల్పుల కేసులో కొనసాగుతున్న విచారణ

### కాల్పుల ఘటనపై సుల్తాన్ బజార్ పోలీసులకు డీసీపీ చైతన్య ఫిర్యాదు మరోసారి క్లూస్ టీమ్ దర్యాప్తు ఎఫ్ఐఆర్ లో కీలక అంశాలు

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

చాదర్?ఘాట్ కాల్పుల కేసులో విచారణ కొనసాగుతుంది.మరోసారి విక్టోరియా గ్రౌండ్స్?లో క్లూస్ టీమ్ దర్యాప్తులో చేస్తోంది. చాదర్ఘాట్ విక్టోరియా గ్రౌండ్ కాల్పుల ఘటనపై సుల్తాన్ బజార్ పోలీసులకు డీసీపీ చైతన్య ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ లో కీలక అంశాలను పొందుపరిచారు. కోఠి వద్ద ఓ వ్యక్తి మొబైల్ స్నాచింగ్ చేసి ఆటోలో పారిపోయేందుకు ముగ్గురు నిందితులు ప్రయత్నించారు.ఆటోలో మొత్తం ముగ్గురు పారిపోతుండగా ఒమర్ ను పట్టుకునేందుకు తన గన్ మెన్ మూర్తి ప్రయత్నించాడని డీసీపీ తెలిపారు ఒమర్ నెట్టడంతో తాము కిందపడి పోయామని, గన్ మెన్ ను కత్తితో పొడిచి చంపేందుకు ఒమర్ ప్రయత్నించడంతో తాను కాల్పులు జరిపానని వివరణ ఇచ్చాడు. ఈ సమయంలో మిగతా ఇద్దరు దొంగలు ఆటోలో పారిపోయారన్నారు. తన గన్ మెన్ ను కాపాడేందుకు కాల్పులు జరిపానని డిసిపి వెల్లడించారు. వెంటనే రౌడీ షీటర్ ఒమర్ తీవ్రంగా గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. అతడి ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఒమర్?కు వైద్య పరీక్షలు పూర్తికాగానే ఇవాళ అతడికి వైద్యులు ఆపరేషన్ నిర్వహించనున్నారు.



# వేములవాడ మున్సిపాలిటీ శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గుడిసె శంకర్

### అధ్యక్ష స్థానానికి నలుగురు పోటీ అధ్యక్షునిగా గుడిసె శంకర్ ఎన్నికైనట్లు ప్రకటించిన ఎన్నికల అధికారులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా నలుగురు పోటీ పడగా గుడిసె శంకర్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా గుడిసె దాసు, ప్రధాన కార్యదర్శిగా బండ మహేందర్, కోశాధికారిగా గుడిసె నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా మల్లారం తిరుపతి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు గుడిసె క్రాంతి, గుడిసె అనిల్ కుమార్, మోకేనపల్లి తిరుపతి, లింగంపల్లి దిలీప్ లు తెలిపారు. ఎన్నికైన సంఘ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులకు వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# బాధితుల కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన నాయకులు

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజక వర్గంలోని కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో ఇటీవల మరణించిన "అలిపిరి హన్మయ్య"ధర్మారం గ్రామంలో మరణించిన "పొన్నం భూమయ్య గౌడ్" కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జిన్న అనిల్ కుమార్యూత్ అధ్యక్షులు జాగిరి కిరణ్ గౌడ్ ఉపాధ్యక్షులు నందగిరి రఘు గౌడ్, వంగాల శ్రీనివాస్, ఎనగంటి కిషన్, నందగిరి భూమేష్ గౌడ్, చిద్రవేణి చందు, ఎనగంటి ఆనందం, చింతకుంట అనిల్, జిన్న బాను ఆకాష్ బన్నీ హమీద్ సత్యనారాయణ రావు, రాజు గోపి రాజేశం, శ్రీను, వంశీ ప్రణయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు






నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
సోమవారం
27.10.2025


### ఉద్యోగులు ఔట్!లక్షలమంది జీతాలు ఆపేస్తూ సర్కార్

# సంచలన నిర్ణయం






**వివిధ ప్రభుత్వ శాఖల్లో సగం మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులనకిలీలే!**

**పనిచేయకున్నా చేస్తున్నట్లునమోదు చేసిన అధికారుల్లో భయం**

**కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు వెనక్కి తీసుకుంటారా?**

**ఆధార్ లింక్ చేయని వారికి జీతాలు ఇవ్వొద్దు.ఆర్థికశాఖ అదేశాలు జారీ**

**చెన్నూరి అన్వేషి**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

**వివిధ ప్రభుత్వ శాఖలు, విభాగాలు, సంస్థలు,కార్పొరేషన్లు,యూనివర్సిటీ ల్లోని హెచ్ఓడీలు ప్రభుత్వ ఆదేశాల్ని బేఖాతరు చేస్తున్నారు.**

కాంట్రాక్టు ఎంప్లాయీస్ వివరాలు ఇవ్వాలని, లేకపోతే వారికి వేతనాలు చెల్లించబోమని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోవడం లేదు. శనివారం రాత్రి వరకు కేవలం 55% మంది వివరాలు మాత్రమే ఆన్లైన్లో నమోదయ్యాయి. మిగతా 45% మంది ఉద్యోగులు అసలు పనిచేస్తున్నారా? లేదా? అనే చర్చ జరుగుతున్నది. ఇంతకాలం సదరు ఎంప్లాయీస్ వివరాలను రికార్డుల్లో నమోదు చేసి, ఆ జీతాలను అధికారులు, అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు వాటాలుగా పంచుకున్నట్టు అనుమానం మొదలైంది. అందుకే ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా వివరాలు ఇవ్వలేదని ప్రచారం జరుగుతున్నది.

**వివిధ ప్రభుత్వ శాఖల్లో సగం మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులనకిలీలే!**

వివిధ ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో 4,93,820 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. అందులో 2,74,844 మంది ఉద్యోగుల వివరాలు మాత్రమే ప్రభుత్వం వద్ద ఉన్నాయి. మిగతా 2,18,976 మంది వివరాలు లేవు. దీంతో ఈ నెల 17న అన్ని శాఖలకు ఆర్థిక శాఖ సర్క్యులర్ పంపింది. ప్రతి ఉద్యోగి ఆధార్ నంబరు, బ్యాంకు అకౌంట్ వివరాలను ఐఎఫ్ఎమ్ఐఎస్ పోర్టల్లో అక్టోబర్ 25వ తేదీలోపు నమోదు చేయాలని ఆదేశించింది. లేదంటే వచ్చేనెల నుంచి వారికి జీతాలు చెల్లించబోమని స్పష్టం చేసింది. కానీ, శనివారం రాత్రి వరకు సుమారు లక్ష మంది ఎంప్లాయీస్ వివరాలు మాత్రమే నమోదైనట్టు అధికారులు గుర్తించారు. మిగతా లక్షమంది వివరాలు మాత్రం నమోదు చేయలేదు. దీంతో వారంతా నకిలీలే అనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో జరుగుతున్నది. ఆధార్ లింక్ లేకపోవడంతోనే కొందరు అధికారులు ఇన్నాళ్లూ ఇష్టానుసారంగా వ్యవహరించారనే విమర్శలున్నాయి. రికార్డుల్లో తమకు ఇష్టం ఉన్న వ్యక్తుల పేర్లు రాసుకుని జీతాలు చెల్లించగా, కొందరైతే ఒకే వ్యక్తి పేరుతో నాలుగైదు శాఖల్లో వేతనాలు డ్రా చేశారని ఆరోపణలున్నాయి.

**పనిచేయకున్నా చేస్తున్నట్టునమోదు చేసిన అధికారుల్లో భయం**

ఇంతకాలం కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్‌కు జీతాల చెల్లింపుల్లో ఆడిటింగ్ లేదు. సర్కార్ మానిటరింగ్





లేకపోవడంతో ఎవరికి ఇష్టం వచ్చినట్టు వాళ్లు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులను నియమించుకోవడం, వారికి జీతాలు చెల్లించడం సాగింది. పనిచేయకున్నా చేస్తున్నట్టు రికార్డుల్లో నమోదు చేసి, ఆ జీతాలను అధికారులు, అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు వాటాలుగా పంచుకున్నట్టు సర్కారుకు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఎంప్లాయీస్ వివరాలను ఆధార్ లింక్‌తో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో అధికారుల్లో భయం మొదలైంది. దీంతో కేవలం పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు మాత్రమే అప్‌లోడ్ చేశారు. ఇంతకాలం పనిచేయని వారికి, నకిలీలకు జీతాలు చెల్లించి ఇప్పుడు వివరాలు నమోదు చేస్తే దొరికిపోతామనే భయంతో వారి వివరాలను నమోదు చేయకుండా అధికారులు మౌనంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

**కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు వెనక్కి తీసుకుంటారా?**

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నట్టు గత ఐదారేండ్లుగా రికార్డుల్లో ఎంప్లాయీస్ వివరాలు సృష్టించి, శాలరీలు కొల్లగొట్టిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే భయం ఆఫీసర్లను వెంటాడుతున్నది. ఇన్నాళ్లు పనిచేయకున్నా చేసినట్టు చూయించి తీసుకున్న శాలరీలను వారి నుంచి ప్రభుత్వం తీసుకుంటుందనే చర్చ జరుగుతున్నది. అయితే ఇప్పటి వరకు నమోదైన ఎంప్లాయీస్ వివరాలను 360 డిగ్రీల్లో స్క్రూటినింగ్ చేసి, అందులో ఎవరైనా నకిలీలు ఉంటే బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్టు తెలిసింది.

**ఆధార్ లింక్ చేయని వారికి జీతాలు ఇవ్వొద్దు.ఆర్థికశాఖ అదేశాలు జారీ**

ఐఎఫ్ఎమ్ఐఎస్ పోర్టల్‌లో ఆధార్ లింక్ చేయని కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు అక్టోబర్ జీతం చెల్లించొద్దని ఆర్థిక శాఖ అన్ని శాఖలకు సర్క్యులర్ జారీ చేసింది. లింకింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు సదరు ఎంప్లాయీస్‌కు జీతాలు ఇవ్వకూడదని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఆధార్ లింక్ చేసిన ఎంప్లాయీస్‌కు యథావిధిగా జీతాలు చెల్లించాలని పేర్కొంది. కొన్ని శాఖలు తమ వద్ద ఉన్న హెడ్ ఆఫ్ అకౌంట్స్ నుంచి ఆధార్ లింక్ చేయని ఎంప్లాయీస్‌కు జీతాలు చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఇష్టానుసారంగా జీతాలు చెల్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

# భూభారతి పిటిఓ రికార్డులను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం కలెక్టరేట్‌లో వర్ధన్నపేట, దుగ్గొండి మండలాలకు సంబంధించిన భూభారతి, పీఓటీ రికార్డులను పరిశీ లించారు. సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను నిబంధనల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచిం చారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహిం చాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజు వారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ.. వేగవంతంగా వాటిని పరిష్క రించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.భూసంబంధిత రికార్డుల ప్రామాణికత, డేటా అప్‌డేట్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పారదర్శకత, వేగం కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.



సంబంధిత అధికారులను సమన్వయంతో పని చేయాలని, పెండింగ్ ఫైళ్లను నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రాజేశ్వర్, విజయ్ సాగర్, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ సర్వే నెంబర్ - 233/15 లో అక్రమ నిర్మాణాలకు డ్రైనేజ్ కలెక్షన్ ఇందిరమ్మ ఫేస్ -3 లో ఇవ్వొద్దు

## సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.

నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

ఇందిరమ్మ ఫేస్ – 3, బ్లాక్ నెంబర్ 22,23 వెనక సర్వే నెంబర్ – 233/15 ప్రభుత్వ భూమిలో జరుతున్న అక్రమ నిర్మాణాల నుండి ఇందిరమ్మ ఫేస్ – 3 లోకి డ్రైనేజ్ కలెక్షన్ వేస్తున్నారు. అని సీపీఐ నాయకులు పొన్నికంటి దస్తగిరి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ సర్వే నెంబర్ – 233/15 ప్రభుత్వ స్థలం లో 150 గజలలో అక్రమ నిర్మాణం జరిగింది అని సర్వేయర్ సింధుస్వయంగా చెప్పారని అని అన్నారు . ఈ అక్రమ్ నిర్మాణం పై అనేక సార్లు ముఖ్యమంత్రి ప్రజా భవన్ తో మొదలు కొని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆర్డీఓ, బాచుపల్లి మండల తహసీల్దార్ ఫుల్ సింగ్ చౌహన్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షబ్బీర్ అలీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను చందర్, సర్వేయర్ సింధు కి పిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు . కానీ ఇప్పడి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదుఅని అన్నారు . కనుక అదే అదునుగా చేసుకొని



ఇప్పుడు అక్రమ నిర్మాణాల నుండి వెనుక వున్నా ఇందిరమ్మ ఫేస్ –3 డ్రైనేజ్ మాన్యూవల్ కి కలెక్షన్ ఇస్తున్నారు. కనుక అట్టి అక్రమ డ్రైనేజ్ కలెక్షన్లను ఆపాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున స్థానిక ప్రజలను సమీకరించి పోరాటం చేస్తాము అని హేచ్చరించారు. ఈశ్వర్ , ఎం . రామ్ బాబు , మల్లేష్ , రాజు , రామ ఆంజనేయులు ,వినాయక్ , జగదీశ్ , పి . కవిత , సుధా , అంజలి ,లత , కుసుమ తదితరులు పాల్గొన్నారు.

# వై ఎన్ ఎస్ ఇండోర్ స్పోర్ట్స్ క్లబ్ ని ప్రారంభమించిన కోలన్ హన్మంత్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చి గాగిలాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు థామస్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసుకున్న వై. ఎన్.ఎస్. ఇండోర్ స్పోర్ట్స్ క్లబ్ ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభమించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మరియు అతిథి డా.లక్ష్య నాయుడు ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవ రెడ్డి, అమరం ముత్యం రెడ్ట్, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్,బల్ రాజ్, ఎం డి నయీమ్ పాషా ఏరువ సుధీర్ రెడ్డి,ఏరువ నవీన్ రెడ్డివై థామస్ రెడ్డి, వై రాజా రెడ్డి,ఏరువ శ్రీకర్ రెడ్డి,వై స్లీవ రెడ్డి,వై ప్రదీప్ రెడ్డిజి విజయ్ భాస్కర్ రెడ్డి వై సుజిత్,జి ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల నియమాకం

ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 26):

అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ చేతుల మీదుగా శనివారం కార్యవర్గం నియమించి నియామక పత్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లం వెంకటేశం గౌడ్ ని, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కట్టేకోల గ్రోపి నాధన్ గౌడ్ ని మరియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా గుండు శ్రీనివాస్ రావు గౌడ్ ని అధికారికంగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశం గౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా చిత్తలూరి పద్మజా గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు నందగిరి ఆంజనేయులు గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్, పండాల దశరథ్ గౌడ్ తదితరులు పాల్గొని నియామక పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య మాట్లాడుతూ రాబోయే కాలంలో గౌడ సామాజిక వర్గానికి సంబంధించిన గీత కార్మికులను మరియు యువతను విద్యావంతులుగా తీర్చిదిద్దే విధంగా ప్రోత్సహిస్తూ వారికి వెన్నంటే ఉంటూ సహాయ సహకారాలు అందిస్తూ అఖిల భారత గౌడ సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి, గౌడ సామాజిక వర్గంతో కలిసికట్టుగా ఉంటూ అభివృద్ధి పదంలో నడిపించే విధంగా ఉండాలని తెలియజేయడం జరిగింది.



# అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లం వెంకటేష్ గౌడ్

ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 26):



అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లం వెంకటేష్ గౌడ్ ని శనివారం నియమిస్తూ రాష్ట్ర సంఘం అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లం వెంకటేశం గౌడ్ .మాట్లాడుతూ ... గ్రామీణ ప్రాంతం లోని గౌడ కులస్తులను అందరిని ఐక్యం చేసి సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని, మన హక్కుల గురించి పోరాడతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశం గౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా చిత్తలూరి పద్మజా గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు నందగిరి ఆంజనేయులు గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్, పండాల దశరథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత గౌడ సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా గుండు శ్రీనివాస్ రావు గౌడ్

ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 26):



అఖిల భారత గౌడ సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా గుండు శ్రీనివాస్ రావు గౌడ్ ని శనివారం నియమిస్తూ రాష్ట్ర సంఘం అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ నియామక పత్రాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా గుండు శ్రీనివాస్ రావు గౌడ్ .మాట్లాడుతూ ... గ్రామీణ ప్రాంతం లోని గౌడ కులస్తులను అందరిని ఐక్యం చేసి సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశం గౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా చిత్తలూరి పద్మజా గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు నందగిరి ఆంజనేయులు గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్, పండాల దశరథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులపై భంగపాటును సహించం

### హక్కుల సాధనకు నిరంతర ఉద్యమం జాతి అభ్యున్నతే ధ్యేయం

### ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు లల్లు ముదిరాజ్

నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:



ముదిరాజులపై భంగపాటును సహించమని, ఆత్మగౌరానికి దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే తిరిగి బుద్ధి చెప్పాల్సి ఉంటుందని అది మంత్రులైన ఇతర కుల సంఘాల పెద్దలైన మర్యాద ఇచ్చిపుచ్చుకోవాలని, రాష్ట్రంలో మెజార్టీగా ఉన్న ముదిరాజుల హక్కుల సాధనకు నిరంతర ఉద్యమం చేయడం తమ కర్తవ్యం మనీ,జాతి అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతామని, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు లల్లు ముదిరాజ్ పైల్వాన్ ఆదివారం స్పష్టం చేశారు. బి సి డి నుండి ఏలోకి మార్చే వరకు తమ పోరాటం ఉంటుందని, దీనివల్ల ముదిరాజు యువత ఉద్యోగ ,ఉపాధి ,రక్షణ ,విద్య ,ఆర్థిక స్వాలంబనను కోల్పోతున్నారని సాధన దిశగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. పళ్ళ తోటలో ,మత్స్య సంపద సౌకర్యాలకు రుణాలు వస్తువులను ,సబ్సిడీల కింద తమ కులస్తులకు అందించాలని దానికోసం మంత్రి శ్రీహరి ద్వారా విన్నవించనున్నట్లు లల్లు చెప్పారు. హక్కుల సాధన కోసం చిత్తశుద్ధితో ముందు కదులుతామని ముదిరాజ్ కులస్తులు సైతం సంఘటితంగా తమతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కట్టికోల గోపినాదన్ గౌడ్

ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 26):



అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కట్టేకోల గోపినాదన్ గౌడ్ ని శనివారం నియమిస్తూ రాష్ట్ర సంఘం అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కట్టికోల గోపినాదన్ గౌడ్ .మాట్లాడుతూ ... గ్రామీణ ప్రాంతం లోని గౌడ కులస్తులను అందరిని ఐక్యం చేసి సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని, మన హక్కుల గురించి పోరాడతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశం గౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా చిత్తలూరి పద్మజా గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు నందగిరి ఆంజనేయులు గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్, పండాల దశరథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వనంవారి కిష్టాపురంలో మసీదు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

ముదిగొండ, అక్టోబర్ 26, నీలగిరి వార్త.

ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురం గ్రామంలో వచ్చే నవంబర్ 2వ తేది ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఇస్తమా మరియు నురాని మసీదు ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.ముస్లింల ఐక్య సదస్సుగా ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ముస్లిం సోదర సోదరీమణులందరూ తప్పనిసరిగా పాల్గొని ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ కమిటీ కోరింది.ఈ కార్యక్రమంలో హాజ్రత్ మౌలానా ముఫ్తీ మహ్మద్ జలాలుద్దీన్ ఖస్మీ (ఇందాదూల్ ఉలూమ్ %–% ఖమ్మం), హాజ్రత్ మౌలానా షేక్ ముజాహిద్ (ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు, తెలంగాణ), జనాబ్ షేక్ హుస్సేన్ (ముస్లిం ఐక్య సంఘం ఉపాధ్యక్షులు, తెలంగాణ), షేక్ అఫ్రోజ్ అహ్మద్ (తెలుగు ప్రసంగికుడు, ఆంధ్రప్రదేశ్) ప్రత్యేక అతిథులుగా పాల్గొననున్నారు.మసీదు ప్రారంభోత్సవం మరియు ఇస్తమా తర్వాత భోజన వసతి కూడా ఏర్పాటు చేయబడింది. ముస్లిం కమిటీ సభ్యులు గ్రామస్తులందరినీ, మండలంలోని మత సహోదరుల్నీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు.



# కార్తిక మాస మహా రుద్ర యాగ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన

### పరకాల శాసనసభ్యులు

### రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని పశువుల మైదానం నందు నవంబర్ 3వ తారీకు (సోమవారం) నాడు నిర్వహించనున్న కార్తిక మాస మహా రుద్ర యాగ ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.యాగం ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన సహకారాలు అందజేస్తానని అన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.కావున భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే పరకాల పట్టణానికి చెందిన శ్రీ భవాని కుంకుమేశ్వరాలయా నికి చెందిన భూమిపై గత కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న ఆక్రమణ యత్నాలకు తాజాగా ముగింపు పలికింది అని అన్నారు.భూమి సర్వే నంబర్ 991 లోని 4.11 ఎకరాల భూమి దేవస్థానానికి చెందినదని ప్రభుత్వం అధికారం గా ప్రకటించింది అన్నారు.



# మాల మహానాడు మండల నూతన కమిటీ కన్వీనర్ గా బండమీది జైహింద్

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చౌడపూర్ వెంకటేష్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

బంట్వారం మండలం వికారాబాద్ జిల్లా బంట్వారం మండల మాలమహానాడు మండల నూతన కమిటీ కన్వినర్ బండమిడి జెహింద్ ను ఏకగ్రీవంగ వికారాబాద్ జిల్లా మాలమహానాడు కమిటీ అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య నాయకులు వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఎన్కేపల్లి శ్రీనివాస్ జిల్లా సలహాదారులు కావాలి వసంత్ కుమార్ దరూరు మండల మాలమహానాడు అధ్యక్షులు బేగరి. వెంకటేష్ ఆధ్వర్యంలో కమిటీ ఎప్పటు చేయడం చేయడం జరిగింది మాలల అభివృద్ధి కోసం దళిత బహుజనుల హక్కుల కోసం మనకు రవాల్సిన హక్కులు సాధించుకునేలా పని చేయాలనీ సూచించడం జరిగింది ఈ కార్యక్రమలో బట్వారం మండల నాయకులు పి. రాములు బి. శివకుమార్ పి. రామప్ప. ఎం. రమేష్ బి. పోచయ్య ఏ. వెంకటేష్ బి. అనీల్ కుమార్ పి. అంజి టి. శివకుమార్ పి. కిషోర్ బి. జైపాల్ తదితరులు పాల్గొన్నారు



## ప్రతి మనిషి ఆరోగ్యాంగా ఉంటేనే జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని ఆ అన్నారు

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆదివారం ఉదయం అనంతగిరిలో తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ మొదటిసారిగా ట్రయిల్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం లో పాలొన్న కలెక్టర్ మాట్లాడుతూ "మనిషి జీవితంలో ఆరోగ్యమే ప్రధానమని, దేశ శ్రేయస్సు ఆరోగ్యకరమైన జనాభా పై ఆధారపడి ఉంటుందని తెలిపారు. అనంతగిరి అటవీ ప్రాంతం ఔషధమొక్కలకు నిలయమని, ఇక్కడి గాలి ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందని, ఈ ప్రాంతములో తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ట్రయల్ రన్ నిర్వహించడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో 1000 మందికి పైగా తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. నిర్వాహకులు 5కే, 10కే, 20కే, 32కే రన్ నిర్వహించి పథకాలు బహుకరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనంతగిరి ఎకో అర్బన్ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించారు.ఎంట్రీ గేట్ బాగుందని ప్రశంసిస్తూ, పనులలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, అడిషనల్ ఎస్ పి రాము నాయక్,డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ , హరీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# మియాపూర్ లో కమ్మ సంఘం 29 వ కార్తీకమాస వనభోజన మహోత్సవం..





**మియాపూర్ నీలగిరి వార్త ...**

మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్స్ లోఆదివారం జరిగిన కమ్మ సంఘం పఠాన్ చెరువు, బి.హెచ్.ఇ. ఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ కు చెందిన వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్మ సంఘం 29 వ కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మన్నే సతీష్ కుమార్ , సీనియర్ నాయ కులు బండి రమేష్ , కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , నార్నె శ్రీనివాసరావు ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంను నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఇది ఒక శుభపరిణామం అని,కమ్మ సంఘం సభ్యులు ఐక్యత గా ఉండాలి. కమ్మ సంఘం సభ్యులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా కమ్మ సంఘం కుటుంబ సభ్యులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని, తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి అని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియ చేసారు. కార్తీక మాస వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఒకే చోట చేరుకుంటామని, సమాచార మార్పిడి వీలుగా ఉంటుంది అని, అందరి యోగక్షేమాలు, చిరునామాలు తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతుంది అని, ఒక కుటుంబంగా మెలుగుతామని గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో పఠాన్ చెరువు, బి.హెచ్.ఇ. ఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ కమ్మ సంఘం సభ్యులు డాక్టర్ లయన్ ఘట్టమనేని బాబు రావు, చంద్రమౌళి , కొల్లి వెంకటేశ్వర రావు, రావి పాపారావు, శివ కోటేశ్వర రావు, రాజా, సత్య , బి ఎల్ వి కుటుంబ రావు, అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నప్రముఖులు ...

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జలకన్య హోటల్ వద్ద శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర మంత్రివర్యులు బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, పి ఎ సి చైర్మన్ అరేకపూడి గాంధీ , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ , 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ సదర్ అంటే యాదవ సోదరుల సదర్ అని, ఇకపై ప్రభుత్వ అధికారిక వేడుకలా జరిపే సదర్ ఉత్సవాలను హైదరాబాద్ నుంచి గ్రామగ్రామాలకూ తీసుకెళ్లాలని తెలియచేసారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, యాదవ సంఘం సభ్యులు, మహిళా నాయకురాళ్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్లే ఫర్ పింక్..

### క్యాన్సర్ రోగుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీ ప్రారంభం..





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

**అక్టోబర్ 26, 2025:**

నగరంలోని పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం కొండాపూర్‌లోని ఎ జోన్‌లో ప్లే ఫర్ పింక్ అనే పేరుతో వినూత్నమైన బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో మొత్తం 10వేల మందికి క్యాన్సర్ పరీక్షలు చేయాలని ఈ ఏడాది ఆరంభంలో నిర్ణయించుకోగా, ఇప్పటికి 2వేల పరీక్షలు పూర్తయ్యాయి. ఇందులో ప్రధానంగా మహిళలకు రొమ్ముక్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, క్యాన్సర్‌పై అవగాహన పెంచేందుకు ప్లే ఫర్ పింక్ అనే పేరుతో ఈ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. దీంతోపాటు క్యాన్సర్ రోగులు, వారి బంధువుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీని కూడా ప్రారంభించారు. క్యాన్సర్ రోగులకు తగిన మద్దతు లభించడం లేదు. వారికి చికిత్స గురించిన అనుమానాలున్నా, ఆర్థిక సమస్యలున్నా, లేదా భావోద్వేగపరంగా ఏమైనా మానసిక ఇబ్బందులున్నా వాటి గురించి సరిగా చెప్పేవారే ఉండట్లేదు. అందుకే హీలింగ్ ఆర్బిట్ అనేది వారందరికీ ఉమ్మడిగా ఉండే వర్చువల్ కమ్యూనిటీ. ఇది ఎంతగానో ఉపయోపడుతుంది. ఇందులో క్యాన్సర్ రోగులు, వారి బంధువులు ఎవరైనా చేరొచ్చు. వారి వారి అభిప్రాయాలు, అనుభవాలు పంచుకోవచ్చు. చికిత్స పరంగా గానీ, మానసిక పరంగా గానీ ఏమున్నా ఇందులో ఒకరితో ఒకరు చెప్పుకోవచ్చు. ఎవరికైనా ఏమైనా సాయం కావాలని ఇందులో అడిగినా అది అందించే ప్రయత్నం ఆస్పత్రి తరఫు నుంచి చేస్తారు. నాలుగు 'సి'ల ఆధారంగా క్యాన్సర్‌పై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని ఆస్పత్రి వర్గాలు భావిస్తున్నాయి. అవి.. క్లినీషియన్స్, కాలేజెస్, కార్పొరేట్, కమ్యూనిటీ. ఈ నాలుగు వర్గాలు సమాజంలోని నాలుగు ప్రధాన రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి కాబట్టి, వీళ్ల ద్వారా సమాజం నలుమూలలకు చేరుకుని అందరికీ క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలని నిర్ణయించారు. అందుకోసం ప్లే ఫర్ పింక్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ నాలుగు రంగాల ప్రముఖులనే ఎంచుకున్నారు. క్లినీషియన్స్ తరఫున పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎస్. రఘురామిరెడ్డి, కాలేజెస్ తరఫున ప్రజ్ఞ డిగ్రీ, పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్ చారి, కార్పొరేట్ తరఫున స్మార్ట్ ఐఎంఎస్ ఇంక్. హెచ్ఆర్ విభాగం వైస్ ప్రెసిడెంట్ చైతన్య కాంతి, కమ్యూనిటీ తరఫున అమీన్పూర్ మండల్ పద్మసాలి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి చెన్నమోహన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్లే ఫర్ పింక్ ప్రధాన ఉద్దేశమిదీ..క్యాన్సర్ చికిత్సలను అందరికీ అందుబాటులో ఉండేలా, వీలైనంత తక్కువ ఖర్చుతో అందించేలా, అంతర్జాతీయ స్థాయి చికిత్స ప్రమాణాలు పాటించేలా చేసే ఉద్దేశంతో, దాని గురించి అందరికీ తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. పై హెల్త్ ఆస్పత్రిలో క్యాన్సర్ చికిత్సలకు సాక్ష్యాల ఆధారిత ప్రోటోకాల్స్, అత్యాధునిక టెక్నాలజీలు, రోగి ఆధారిత విధానాలు పాటిస్తున్నారు. అనుభవజ్ఞులు, నిపుణులైన ఆంకాలజిస్టులు, అత్యాధునిక సదుపాయాలు, నాణ్యమైన ఫలితాలపై దృష్టితో ప్రతి ఒక్క రోగికీ అందుబాటులోనే అంతర్జాతీయ స్థాయి క్యాన్సర్ చికిత్సలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు, భాగస్వాములు, అతిథులు అందరికీ కృతజ్ఞతలు. ప్లే ఫర్ పింక్ అనేది కేవలం ఒక క్రీడా టోర్నమెంటు మాత్రమే కాదని, క్యాన్సర్‌పై అవగాహనకు ఇదొక వేదిక అని తెలియజేసిన ప్రతి ఒక్కరికీ పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## విఎంఆర్ కాపు సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనభోజనాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఎచ్ఎంటీ శివాలయం దేవస్థానం వద్ద విఎంఆర్ కాపు సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనభోజనాలలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తో కలిసి ముఖ్యతిధిగా పాల్గొనడం జరిగింది.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్నికులాల వారు ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో వనభోజనాలకు వెళ్ళడం సంప్రదాయంగా వస్తుందాన్నారు.ఈ కార్యక్రమంలో విఎంఆర్ కాపు సేవ సమితి అధ్యక్షులు మూర్తి, కోటేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట కోటేశ్వర్ రావు, మల్లారెడ్డి, ఎం ఎస్ వాసు, వెంకట రాఘవ రావు, ఉపాధ్యక్షులు నాగకిషోర్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కాపు సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం..

### - పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,

### - గడ్డం వివేక్ , వి హనుమంత రావులు





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్ లోని మినర్వ హోటల్లో ఆదివారం కాపు సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి , మాజీ రాజ్య సభ సభ్యుడు హనుమంతరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. కష్టపడే వ్యక్తి, ప్రజలకు సేవ చేసే నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని, కాపు సోదరులకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తారని . విద్యార్థి నాయకుల నుండి మేము ఈ స్థాయికి ఎదిగామని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని .కష్టపడి పని చేస్తే గుర్తింపు ఉంటుందని అన్నారు. కాపు సంఘం నాయకులు మిరియాల రాఘవ రావు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాబోయే కార్పొరేటర్ ఎన్నికలలో ప్రత్యేకంగా స్థానాలు కల్పించాలని అడిగారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని కార్పొరేటర్ ఎన్నికలలో ఆకాశం కల్పిస్తామని మంత్రి అన్నారు. మంత్రి వెంకటస్వామి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందని, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జూబ్లీ సూపర్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవును గెలిపించాలని కోరారు. కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాఘవరావు మాట్లాడుతూ. అందరం కలిసికట్టుగా నవీన్ యాదవును గెలిపించుకుంటామని పేర్కొన్నారు. జూబీహిల్స్ నియోజకవర్గం లో ఏడు డివిజన్లో కాపులు ఉన్నారని అందర్నీ కలుపుకుంటూ పార్టీ జెండాను ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో యువ నాయకుడు మిరియాల ప్రీతం, పార్టీ సీనియర్ నాయకులు గాలి అనిల్, శ్రీరామ్, రమేష్ నాయుడు, శ్యామ్, కొండాపూర్ కాపు సంఘం అధ్యక్షులు కత్తుల శివకుమార్ కాపు సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసి ముద్దయి రైతుల కష్టార్జిత పంట నష్టపోతున్నదని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు తమ రక్తం చెమటతో పండించిన వరి పంటను ఐకెపి కేంద్రాలకు తరలించి రాసులుగా వేసారని, పట్టాలు కప్పినప్పటికీ భారీ వర్షాలతో గాలులు వీచి పట్టాలు ఎగిరిపోవడంతో ధాన్యం తడిసి ముద్దయిందని అన్నారు. ఐకెపి కేంద్రాలలో సరైన వసతులు, భూమి సదుపాయాలు లేక రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తిరస్కరించడం అన్యాయం అన్నారు. రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడి వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మెచ్యూర్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదుఅని అన్నారు. తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని, రైతులకు కనీసం పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నష్టపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. లేనిపక్షంలో రైతులతో నిరసనలకు దిగే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో పుట్టినరోజు పురస్కరించుకొని వృద్ధులకు అన్నదానం

## పురుషోత్తం దంపతులను అభినందించిన వృద్ధాశ్రమ నిర్వాహకులు

దేవరకొండ నీలగిరి వార్త

వృద్ధులు అనాధలు కారని వృద్ధులను ఆదుకొని ఆదరించాలని లయన్స్ క్లబ్ ట్రెజరర్ లయన్ కొండూరు ఆంజనేయులు అన్నారు. లయన్ కర్నాటి పురుషోత్తం రాజ్యలక్ష్మి గార్ల కుమార్తె తన్మయి 16వ జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధుల ఆశ్రమాల్లో మీల్స్ అండ్ వీల్స్ ఆదివారం అందించారు. ఈ సందర్భంగా వృద్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ పుట్టినరోజును వృద్ధుల సమక్షంలో జరిపిన లయన్ సభ్యుల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి, సెక్రటరీ లకుమారపు మల్లయ్య, ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు, జెడ్ సి వనం శ్రీనివాసులు, లయన్ కర్నాటి పురుషోత్తం రాజ్యలక్ష్మి, దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ లయన్ ఎస్. రాము చౌహన్ ,లయన్ చీదెళ్ల వెంకటేశ్వర్లు, లయన్ గోవిందు కొండయ్య, లయన్ నీల బుచ్చయ్య, లయన్ శివకృష్ణ, లక్ష్మణ్, లయన్ మాదిరెడ్డి సంధ్యారెడ్డి, మేనేజర్ పగిడిమర్రి జానకి , ముసిని రుషికేష్,తదితరులు పాల్గొన్నారు.



# బైరు నాగేశ్వరరావు దశదినకర్మ కు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన"

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 26

మునగాల:తెలంగాణరాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాలశాఖమంత్రివర్యులు కెప్టెన్ యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యక్తిగత డ్రైవర్ బైరు రాంబాబు తమ్ముడు బైరు నాగేశ్వరరావు,దశదిన కర్మసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మునగాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఈకార్యక్రమంలో నల్లపాటి యువసేన నాయకులు రవి, గుండు నాగేశ్వరరావు, బెజవాడ గోవర్ధన్, సోమపంగు గోపి, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



# చెస్ పోటీలకు ఎంపికైన మునగాల గ్రామ వాసి శ్రీ హర్షను అభినందించిన తేజవిద్యాలయ యాజమాన్యం

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 26

మునగాల:జిల్లాస్థాయిలో చదరంగం క్రీడాకారుల ఎంపిక పోటీలు,ఆదివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలో ప్రభుత్వ బాలుర పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి జీ.ఎఫ్ ఈ.ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికకు మునగాల మండల కేంద్రానికి చెందిన, తేజ విద్యాలయ కొమరబండ విద్యార్థి పోటీల్లో పాల్గొని ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి పోటీలకు అండర్ 17 బాలుర విభాగంలో శ్రీ హర్ష (8వ తరగతి) ఎంపికయ్యాడు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో జరిగే పోటీలలలో పాల్గొనే అవకాశం లభించింది. శ్రీ హర్షని ప్రిన్సిపాల్ రమాదేవి, చెస్ మాస్టర్ నర్సింహరావు, చెస్ కోచ్ అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, మునగాల గ్రామ పెద్దలు, నల్లపాటి శ్రీనివాస్ అభినందించారు.



# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించటమే మంత్రి ఉత్తమ్ లక్ష్యం

## టి పి సి సి మాజీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా.

నీలగిరి వార్తహుజూర్ నగర్

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో విద్యావంతులైన యువతకు ఉద్యోగ,ఉపాధి, కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైన యువతి,యువకులకు టి.పి.సి.సి మాజీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా,ఆయా కంపెనీల ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వైష్ణవి,సౌజన్య,శివాని,నవీన్ మున్నగు వారికి నియామక పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ్ నిరుద్యోగ సమస్యను కొంత మేరకు తగ్గించాలనే ఒక లక్ష్యంతో ఆయన ప్రారంభించిన ఈ జాబ్ మేళాలో సుమారు 200 కంపెనీలు పాల్గొని 3,450 మంది యువతి, యువకులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని సృష్టించి, నిర్వహించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కి విద్యావంతులైన యువతి,యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మెట సుబ్బరాజు,జక్కుల మల్లయ్య,బొడ్డు గోవిందరావు,కోల మట్టయ్య,బెల్లంకొండ వెంకటనారాయణ,ఉప్పల వెంకటేశ్వర్లు తదిత రులు పాల్గొన్నారు.





# జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

నాంపల్లి నీలగిరి వార్త

అక్టోబర్ 26:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్నిఎవరుఆపలేరని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నేతల్ల కొండల్ యాదవ్ అన్నారు.



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రక్త దానం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కే సి గుప్తా వర్ధంతి సందర్భంగా ఆదివారం నాడు స్థానిక ఏరియా హాస్పిటల్ రక్తదానం ఇవ్వడం జరిగింది. ఒక నిండు గర్భిణికి బి పాజిటివ్ రక్తం కావాలని తెలియపరచిన వెంటనే ఐపిసి పబ్బతి ప్రవీణ్ స్పందించి వారికి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రెటరీ బిక్కుమళ్ళ కృష్ణ,సిఎం ఆర్ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య, జెడ్ సి చల్ల లక్ష్మయ్య, క్లబ్ ప్రెసిడెంట్ మంచాల శ్రీనివాస్క్లబ్ సెక్రెటరీ ఓరుగంటి సంతోష్ వాసవి క్లబ్ మెంబర్ ఓరుగంటి వెంకటేష్ పాల్గొన్నారు.




# ఆకుపాముల అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరైన

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 26

మునగాల:మండలపరిధిలోని ఆకుపాముల గ్రామంలోని అయ్యప్పస్వామిదేవాలయంలో ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్, ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని, భక్తుల శ్రద్ధతో నిర్మితమైన ఈ దేవాలయం గ్రామ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కేశగాని వెంకటేశ్వర్లు, మాజీసర్పంచ్ ప్రధానకార్యదర్శి రామ్ రెడ్డి సొసైటీ చైర్మన్ గారు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తోగరు రమేష్, మాజీ జెడ్పిటిసి సుంకర అజయ్ కుమార్, మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ,మాజీ ఎంపిటిసి చింతల శ్రీనివాసరావు, గ్రామశాఖ అధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు, నారాయణ, రషీద్ తదితరులుసమన్వయపూర్వకంగా నిర్వహించారు.కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని, భక్తి ఉత్సాహంతో వేడుకలను విజయవంతం చేశారు.



# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్తిక వనభోజనాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

హైదారాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీ దగ్గర దేశముఖ్ విలేజ్ సాయి బాబా దేవాలయం వద్ద ఆదివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు మరియు తంబోలా ఆటలు పాటలు కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలశ్రీనివాస్ గుప్తాపాల్గొని వారు మాట్లాడుతూ అందరికీ కార్తీక మాసం శుభాకాంక్షలు తెలిపి కార్తీక మాసంలో వనభోజనాలు చేయడం శ్రేష్టమని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఐవిఎఫ్ ధార్మిక కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, ఐవిఎఫ్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ పబ్బు చంద్రశేఖర్ ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అదనపు జనరల్ సెక్రెటరీ, ఐ హెచ్ ఆర్ సి ఐ నేషనల్ ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్ ఐవి ఎఫ్ యూత్ కోశాధికారి నరేష్ గుప్తా ఐవీఎఫ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యతను పెంపొందించేందుకే శిక్షణ కార్యక్రమం

## అపూర్వ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

నైపుణ్యతను పెంపొందించేందుకే దివ్యాంగులకు విద్య బోధించుటకు శిక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు కాసరబాద అపూర్వ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ డి,మదనాచారి అన్నారు. నైపుణ్యత పెంపొందించడంలో భాగంగా దివ్యాంగులకు విద్యా బోధించుటకు శిక్షకులకు శిక్షణ కార్యక్రమం ఈనెల 24, 25, 26న నిర్వహించినట్లు ఆదివారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాసర్ బాద్ రోడ్ లోని అపూర్వ పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ లో భాగంగా ఏడు సంవత్సరాలోపు సిఆర్ఈ 100 పాయింట్లు సాధించుట కోసము వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రత్యేక ఉపాధ్యాయులు, ఐఇఆర్పిలు, ప్రత్యేక శిక్షకులు, స్పెషల్ ఎడ్యుకేటర్లకు శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణ పొందిన వారు పాల్గొన్నారు. రోజుకి 6 పాయింట్లు చొప్పున మూడు రోజులకు గాను18 పాయింట్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు.



# ఎంజీఎం పిల్లల వార్డును సందర్శించిన





### వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంటా రవికుమార్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఎంజీఎం ఆస్పత్రిలో చోటు చేసుకుంటున్న వరుస ఘటనలపై స్పందించిన భారతీయ జనతా పార్టీ నేతలు.ఆస్పత్రిలోని అత్యవసర విభాగంతో పాటు పిల్లల వార్డు, పలు విభాగాలను సందర్శించి, వైద్య సేవలపై డ్యూటీ డాక్టర్స్ ని వివరాలు అడిగి తెలుసుకున్న భాజపా వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు.బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా వైద్యం పైన శ్రద్ధ లేదు.సీఎం నుండి మంత్రుల వరకు కాంట్రాక్టులో కమిషన్ల పంచాయతీలు తప్ప ప్రజారోగ్యం పైన ధ్యాస లేదు. ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కుగా ఉన్న ఎంజీఎం పరిస్థితి ఇలా ఉంటే ప్రజల ప్రాణాలకు రక్షణ ఎవరిస్తారు. ఎంజీఎం హాస్పిటల్ లో సూపరిండెంట్, ఆర్ఎంలు, డ్యూటీ డాక్టర్లు, హెచ్వోడీలు అందరూ కూడా నిర్లక్ష్యం వాయిస్తున్నారు. వీళ్ళపై కనీసం సమీక్ష చేసే పరిస్థితిలో ప్రభుత్వం యంత్రాంగం కానీ జిల్లా అధికారులు లేరు పేదల ప్రాణాలు కాపాడే ఎంజీఎం హాస్పిటల్ వెంటిలేటర్ పై ఉన్నది. నిన్న ఎంజిఎం హాస్పిటల్ లో జరిగిన ఘటన చాలా బాధాకరం. పేదల ప్రాణాలకు రక్షణగా ఉండాల్సిన ఎంజీఎం హాస్పిటల్ తన ప్రాణాలను రక్షించమని వేడుకునే దీనస్థితికి చేరుకుంది. ఇక్కడ ఘటనలు చుస్తే పేషెంట్స్ ని ఎలుకలు కొరుకుతున్నాయి.పేషెంట్స్ కి ఒక బ్లడ్ గ్రూప్ కు బదులు మరో బ్లడ్ గ్రూప్ ఎక్కిస్తున్నారు.ఇక్కడ ఎవరు ఉద్యోగాలు చేయడం లేదు హైదరాబాదులో మల్టీ సూపర్ స్పెషాలిటీ ప్రైవేట్ హాస్పటల్లో విధుల్లో డాక్టర్లు ఉంటున్నారు. పసి పిల్లల ప్రాణాలకు భరోసా ఏదని బిజెపి ప్రశ్నిస్తుంది. ఎంజీఎం హాస్పిటల్ లో నిత్యం పర్యవేక్షణ ఉండాలని పరిశుభ్రత చూపించాలని గతంలో బిజెపి ధర్నా కూడా చేసింది. ఈ జిల్లా కలెక్టర్ ను కలిస్తే ప్రభుత్వం దగ్గర పైసలు లేవు మేమేమి చేయాలని చేతులెత్తేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే,మంత్రి కొండ సురేఖ ని సూటిగా ప్రశ్నిస్తున్నాం మీరు కమిషన్ల మీద ద్యాస పెట్టే బదులు ఎంజిఎంపై పెడితే పేద ప్రజలకు కనీసం మెరుగైన వైద్యమైన అందుతుంది. మీ వ్యక్తిగత కాంట్రాక్టర్లకు డబ్బులు కాదు ఏంజిఎం ఆభివృద్ధికి డబ్బులు తీసుకురండి. ఎంజీఎం హాస్పిటల్ లో పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయి. పరికరాల వినియోగం కోసం, పరిశుభ్రత కోసం, మెడిసిన్స్, కోసం పేద ప్రజల ఆరోగ్యం కోసం సీఎంతో మాట్లాడి ప్రత్యేక నిధులు తీసుకురావాలని మంత్రి కొండ సురేఖను కోరుతున్నాం. ప్రశ్నిస్తున్నాం. ప్రభుత్వము, జిల్లా కలెక్టర్ స్పందించకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో 48 గంటల దీక్ష శిబిరం ఏర్పాటు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్.ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ తెలంగాణలోనే అతిపెద్ద హాస్పిటల్ ఎంజీఎం హాస్పిటల్.బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేషెంట్స్ ని ఎలుకలు కొరికితే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో వెంటి లేటర్ గదిలేని పరిస్థితి. పేద ప్రజలు మాత్రమే ఎంజీఎం హాస్పిటల్ కు వస్తారు.సరైన నిధులు, ఉద్యోగులు ఎంజీఎంలో లేరు. అనగారిన వర్గాలు వచ్చే ఎంజీఎం కు నిధులు ఇవ్వడానికి ప్రభుత్వానికి మనసు రావడం లేదు.మంత్రి కొండా సురేఖ కమిషన్లు బంద్ చేసి ఎంజిఎం మీద శ్రద్ధ పెట్టాలి.ఎంజీఎం హాస్పిటల్ చూస్తే చాలా బాధాకరంగా ఉంది.మేము వస్తే కనీసం ఇక్కడ పరిస్థితులు చెప్పడానికి అధికారులు లేని దుస్థితి ఉంది.ఎంజీఎం పరిస్థితులు మారేవరకు బిజెపి ఆధ్వర్యంలో ఇక్కడ దీక్ష చేస్తాం అని అన్నారు.

# నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడండి

### నగర మేయర్ గుండు సుధారాణి.

### కే యు సి, దేశాయి పేట ఫిల్టర్ బెడ్ల ఆకస్మిక తనిఖీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం కాకతీయ ఫిల్టర్ బెడ్, దేశాయిపేట లోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ లను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి సరఫరా తీరు, నీటి నాణ్యత ను గురించి అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా నీటి నాణ్యతను పరిశీలించిన అనంతరం మేయర్ మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్ ల నుండి వచ్చే రా వాటర్ లో సమస్య ఏర్పడిందని వర్షాకాలం ముగింపు సమయం లో ఇలాంటి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంటుందని, గత సంవత్సరం కూడా ఈ సమస్య ఉత్పన్నం అయిందని, శనివారం తో పోల్చితే ప్రస్తుతం నీటి సరఫరా బాగానే జరుగుతుందని, పూర్తిగా సమస్యను పరిష్కారించి నేటి సోమవారం నుండి శుద్ధమైన నీరు సరఫరా జరుగుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి ఈఈ రవి కుమార్ డి ఈ సతీష్ ఏ ఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.





# నీలగిరి వార్త కథనానికి స్పందన

### ప్రజాగ్రహం: 'నరకయాత్ర' రహదారికి తాత్కాలిక ఊరట.వెంకటగిరి క్రాస్‌రోడ్-ముదిగొండ మార్గంలో గుంతల పూడ్చివేత.

**ముదిగొండ,అక్టోబర్ 26, నీలగిరి వార్త.**

'నీలగిరి వార్త' ప్రత్యేక కథనం ప్రచురించిన ఒక్క రోజులోనే ముదిగొండ మండలంలో ప్రజల 'నరకయాత్ర'గా మారిన రహదారికి తాత్కాలికంగా ఉపశమనం లభించింది. వెంకటగిరి క్రాస్ రోడ్డులోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ నుంచి ముదిగొండ మండల కేంద్రం వరకు ఉన్న దారుణమైన రోడ్డు పరిస్థితిపై 'నీలగిరి వార్త' అక్టోబర్ 25న ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనం మండల అధికారులలో కదలిక తీసుకొచ్చింది.

**వార్త కథనంపై స్పందన:**

నిన్నటివరకు గుంతలమయంగా ఉండి, ప్రయాణాన్ని ప్రమాదకరంగా మార్చిన ఈ రహదారిపై వేల సంఖ్యలో ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. వర్షాల కారణంగా బురదమయంగా మారిన ఈ మార్గంలో ద్విచక్ర వాహనదారులు తరచూ జారిపడి గాయాలపాలవుతున్నారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం, ఎంఈఓ కార్యాలయం, వ్యవసాయ, ఆరోగ్య శాఖల కార్యాలయాలు ఈ రోడ్డు మీదే ఉన్నప్పటికీ, అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ప్రజల ఆవేదనను 'నీలగిరి వార్త' వెలుగులోకి తెచ్చింది. "ముదిగొండ ఆఫీసులకు వెళ్లడం ఒక తపస్సు"గా మారిందని స్థానికులు వ్యక్తం చేసిన ఆవేదనను కథనంలో ప్రముఖంగా ప్రస్తావించారు.

**ప్రజల డిమాండ్‌కు తాత్కాలిక పరిష్కారం:**

ప్రజల ఆందోళన, పత్రికా కథనం ప్రభావంతో రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించారు. ప్రజల డిమాండ్‌ను గౌరవిస్తూ, ముందుగా రోడ్డుపై ఏర్పడిన ప్రమాదకరమైన పెద్ద గుంతలను తాత్కాలికంగా పూడ్చివేసే పనులు ప్రారంభించారు. మట్టి, ఇతర మెటీరియల్స్ ఉపయోగించి గుంతలను పూడ్చడంతో వాహనదారులకు కొద్దిమేర ఇబ్బందులు తప్పాయి.

**పూర్తిస్థాయి మరమ్మత్తుల కోసం విజ్ఞప్తి:**







అయితే, ఇది కేవలం తాత్కాలిక మరమ్మత్తు మాత్రమేనని, రానున్న వర్షాలకు ఈ ప్యాచ్ వర్క్ కొట్టుకుపోయే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. తక్షణ ప్రమాదాన్ని నివారించిన అధికారుల చర్యను స్వాగతిస్తూనే, ప్రజలు తమ విజ్ఞప్తిని పునరుద్ఘాటించారు. ఈ కీలకమైన రహదారిపై పూర్తిస్థాయి, శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని, లేకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రజల ఆవేదనను పూర్తిగా గుర్తించి, త్వరితగతిన ఈ రోడ్డు మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికన శాశ్వత పరిష్కారం చూపాలని ముదిగొండ మండల ప్రజలు కోరుతున్నారు.

# నూతన వధువువరులను ఆశీర్వదించిన టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఐనవోలు మల్లికార్జున గార్డెన్స్ లో జరిగిన బొల్లపల్లి శ్రీను కుమార్తె వివాహానికి, మడికొండ సుశీల గార్డెన్ లో జరిగిన ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన మండల మల్లయ్య కుమార్తె వివాహానికి సత్యసాయి కన్వెన్షన్ లో జరిగిన చందుపట్ల రగోత్తం రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు .



# పెద్దమండవ గ్రామంలో ఇసుకపై గ్రామస్తుల ఆందోళన

**ముదిగొండ, అక్టోబర్ 26, నీలగిరి వార్త.**

ముదిగొండ మండలం పెద్దమండవ గ్రామంలో ఇసుక డంపింగ్ విషయంలో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్నేరు నది వద్ద జెసిబి, ట్రాక్టర్ల సాయంతో గ్రామంలోనే ఒకేచోట పెద్ద ఎత్తున ఇసుకను డంప్ చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు.గ్రామస్థుల సమాచారం ప్రకారం ు ఇప్పటికే రెండు ట్రాక్టర్లతో ఇసుకను డంప్ చేసి, మిగతా ఒక ట్రాక్టర్ ఇసుకను "మీరు ఎక్కడికైనా తోలుకుపోవచ్చు" అని కొందరు అధికారులే స్థానికులకు సూచించినట్లు తెలుస్తోంది. దీనిపై గ్రామస్తులు ఆర్ఐని నిలదీసి వివరణ కోరారు.ఈ సందర్భంలో ఆర్ఐ మాట్లాడుతూ, "జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చింతకాని మండలానికి ఇసుకను తరలించేందుకు డంపింగ్ చేస్తున్నాం" అని గ్రామస్తులకు తెలియజేశారు. అయితే మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక దొరకక పేదలు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతుంటే, ఇసుకను బయటికి తరలించడమేంటి అంటూ ప్రజలు ప్రశ్నించారు."మా గ్రామంలో ఇసుక లేక ఇళ్ల నిర్మాణం ఆగిపోయింది. కానీ అధికారులే గుట్టుగా ఇసుకను తరలించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఎవరికి ఉపయోగపడుతోంది?" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం గ్రామంలో ఇసుక డంపింగ్‌పై ఉద్రిక్తత నెలకొన్నట్లు సమాచారం. ప్రజలు అధికారులు సమాధానం చెప్పేవరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నారు.



# జీఎస్టీ సంస్కరణలతోపేద మధ్యతరగతి వారికి మేలు

### టిడిపి అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు.





**దుంబ్రిగుడ: నీలగిరి వార్త (ప్రతినిధి)**

జీఎస్టీ సంస్కరణలతో పేద మధ్యతరగతి వర్గాల వారికి పూర్తిస్థాయిలో మేలు చేకూరిందని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ కోశాధికారి శ్రీ వంతల నాగేశ్వరావు పేర్కొన్నారు. డుంబ్రిగూడలో ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు చెడ్డ లక్ష్మి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి రూ.15000 వరకు ఆదాయం వర్తిస్తుందన్నారు. 99 శాతం వస్తువులు, సేవలు పన్ను రహితం చేశారన్నారు. ఒకవేళ ఉన్నా 5 లేదా 18 జీఎస్టీ మాత్రమే విధించారన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ తో ఏపీలోడబల్ బెనిఫిట్లు దక్కె అన్నారు.ఈ కార్యక్రమంలో డుంబ్రిగూడ మండల ఎక్స్ ఎంపీపీ కొర్ర ధన్నే రావు, తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి స్వామి, తెలుగు రైతు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కూడా భూషణం, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జిబాబు జనసేన జిల్లా కార్యదర్శి కోనేడి లక్ష్మణ్ మండల యూత్ అధ్యక్షుడు కొర్ర నాగరాజు, అనంతగిరి సూపర్ ఎంపిటిసి దొన్ను మండల టిడిపి క్లస్టర్ బూత్ ఇన్చార్జి రాజకుమార్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గొల్లోరి ప్రసాద్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి కినుగుడి సురేష్ జనసేన యూత్ లీడర్ బాలాజీ , గుంటసీమ తెలుగుదేశం పార్టీ పంచాయతీ అధ్యక్షులు జక్కయ్య గారు, సాగర పంచాయతీ తెలుగుదేశం సీనియర్ నాయకుడు తడబరికి గోవర్ధన్ గారు, మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు పవన్ కుమార్ గారు ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొయ్య లావణ్యకు ఘన నివాళి..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మొయ్య లావణ్యకు ఆదివారం పట్టణ ప్రజలు, ప్రముఖులు ఘన నివాళులు అర్పించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ మున్సిపాలిటీలో ఆర్.పి గా విధులు నిర్వర్తిస్తున్న లావణ్య అనారోగ్యంతో ఉన్న తల్లిని చూసేందుకు వెళ్ళి తిరిగి వస్తున్న సమయంలో శనివారం రాత్రి కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో కార్ ఢీ కొని మృతి చెందరు. ఆదివారం మందమర్రి పట్టణం మూడోవ జూన్ లోని వారి నివాసం వద్ద లావణ్య మృతదేహానికి పట్టణ ప్రజలు, ప్రముఖులు, సహచర ఉద్యోగులు, మహిళ సమైక్య బృందాలు, అంబేద్కర్ సంఘం, మాల మహానాడు నాయకులు, ఆటో యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో నివాళులు అర్పించారు. మృతురాలి భర్త అంబేద్కర్ సంఘ కన్వీనర్ గా, పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా సేవలు అందిస్తున్న రాంబాబుకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జాతీయ మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గజ్వేల్లి లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు దాసరి రామన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ కోడం శ్రీనివాస్, సంఘం పెద్దమనిషి, సామాజిక విశ్లేషకులు కోడిపెల్లి రాజయ్య, మద్దెల విజయ్, పానుగంటి లక్ష్మణ్ లు నివాళులు అర్పించారు..




# ఎరకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:

తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున అంబేద్కర్ విగ్రహం కరీంనగర్ కోర్టు చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు హాజరైమాట్లాడుతూతెలంగాణ వ్యాప్తంగా ఆదివాసి ఎరుకల ప్రజలు విద్యా ఉద్యోగాలు ఉపాధి అవకాశాలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారనీ,ఇతర గిరిజన తెగలతో పోల్చుకుంటే అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మా తరఫున అసెంబ్లీలో ,శాసన సభలో గాని ఎరుకల సమస్యల మీద మాట్లాడేవాళ్లు లేకపోవడం వల్ల మా సమస్యలు ప్రభుత్వ దృష్టికి పోవడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి మా డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా ఆదివాసి ఎరుకల అభివృద్ధి కోసం ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా పందులపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎరుకల ఎంపవర్మెంట్ స్కీమును అమలు చేయాలని ,తెలంగాణ




వ్యాప్తంగా కనుమరుగై పోతున్న ఆదివాసి ఎరుకల కులవృత్తులు ఎరుకల సోది , తట్టలు, బుట్టలు, గంపలు, పోనుకలు, చీపుర్లు ప్రోత్సాహం కింద బ్యాంకు తో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి 10 లక్షల ఏకలవ్య బంధువు ఇవ్వాలని ,రాష్ట్రవ్యాప్తంగా చదువుకున్న ఆదివాసి ఎరుకల విద్యార్థి ,విద్యార్థులు ఇతర విద్యార్థి - విద్యార్థులతో పోటీ పరీక్షలలో అర్హత పొందడానికి హైదరాబాదు కేంద్రంగా ప్రత్యేక ఏకలవ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని , రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీ ఎరుకల నిరుద్యోగ యువతీ యువకులకు గిరిజన సంక్షేమ శాఖ తో పాటు అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో ఔట్ సోర్స్ ఉద్యోగాలుకల్పించాలని ,విద్యారంగంలో వెనుకబడి పోతున్న ఆదివాసి ఎరుకల విద్యార్థి విద్యార్థుల కోసం ఏకలవ్య మోడల్ స్కూల్ లో గాని గురుకుల పాఠశాలలో ఆదివాసి ఎరుకల విద్యార్థి విద్యార్థులకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని ,నేషనల్ ఎస్టీ కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసినట్టుగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రత్యేక ఎస్టి కమిషన్ ఏర్పాటు చేసి ఎస్టీ కమిషన్ చైర్మన్ గా ఆదివాసి ఎరుకల సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని ,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 ఎస్టి రిజర్వుడ్ ఎమ్మెల్యే స్థానాలలో , 2 పార్లమెంట్ స్థానాలలో లంబాడి, కోయ , గోండు తెగలు ఇప్పటికీ అవకాశాలు పొందుతూనే ఉన్నారనీ,ఆదివాసి ఎరుకల తెగను గుర్తించి అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ అవకాశాలు కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దుగ్యాల బాబు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంగిడి కుమారస్వామి,కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కుతాడి కుమారస్వామి,కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కుతాడి తిరుపతి,కట్ట రాజు బీజేపీ ఎస్టి సెల్ అధ్యక్షులు కోశాధికారి మణుపాటి మల్లేషం, సహాయక కార్యదర్శి కుతాడి కుమార్ ,పెద్దపల్లి జిల్లా నాయకులు మానుపాటి యల్లయ్య, మొగిలి శ్రీనివాస్, జిల్లా నాయకులు కేంసారం రమేష్,కేంసారం సమ్మయ్య, కుతాడి పరశు రామ్,కుతాడి ఎల్లయ్య, కుతాడి ఎల్లస్వామి, కేంసారం కనుకయ్య, మేరగుత్త నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ని టెక్నాలజీ సహాయంతో బాధితులకు అప్పగింత..

## వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

గత రెండు సంవత్సరాల క్రింద పోగొట్టుకున్న ఫోన్ ని స్వాధీనం చేసుకొని తిరిగి బాధితులకు అప్పగించటం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ ను మరియు నంబర్ ను పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరిగింది ఆదివారం ఫోను దొరికిన అతని వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించడం జరిగింది ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని ఎస్సై తెలిపారు.




# పాము కాటుతో 18 నెలల చిన్నారి మృతి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అత్యంత విషాదకర ఘటన చోటు చేసుకుంది చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం రాత్రి పాము కాటుకు గురైన కేవలం 18 నెలల చిన్నారి వేదాన్ష్ మృతి చెందారు వివరాల్లోకి వెళితే చేకూట సుమలత రమేష్ దంపతుల కూతురు అయిన వేదాన్ష్ 18 నెలలు శనివారం రాత్రి ఇంటి ముందు ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు పాము కాటు వేసింది. చిన్నారిని పాము కరిచినట్లు గమనించిన తల్లిదండ్రులు వెంటనే అప్రమత్తమయ్యారు. చిన్నారిని హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే, పాము విషం శరీరంలో వేగంగా వ్యాపించడం, పరిస్థితి విషమించడంతో వేదాన్ష్ మృతి చెందారు. చిన్నారి మరణంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. చిన్నారి మృతి పట్ల బంధువులు గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేశారు.



# ఎవరూ రచ్చకెక్కొద్దు! డీసీసీ అధ్యక్షుల ఎంపికపై కేసీ వేణుగోపాల్

మంత్రుల స్థాయిలోవిభేదాలు రచ్చ కెక్కడంపైవేణుగోపాల్ సీరియస్

మంత్రులు, నేతల విభేదాలను అంతర్గతంగా పరిష్కరించుకోండి

సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీలకు సూచించిన కాంగ్రెస్ అధిష్ఠానం

స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల అమలుపై చర్చలు

పక్షం రోజుల్లోగా డీసీసీ అధ్యక్షుల నియామకం పూర్తికి నిర్ణయం

ప్రతి ఉమ్మడి జిల్లాలో కచ్చితంగా ఒక ఓసీ,ఒక బీసీకి డీసీసీ అధ్యక్ష పదవి

విధాన నిర్ణయాల్లో డీసీసీలకు మరింత స్వేచ్ఛ ఇవ్వాలని చర్చ

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



గత కొన్ని రోజులుగా తెలంగాణ కాంగ్రెస్‌లో, ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ఏఐసీసీ వర్గాల ద్వారా తెలిసింది. ముఖ్యంగా మంత్రుల స్థాయిలోనే విభేదాలు రచ్చ కెక్కడంపై పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్ రాష్ట్ర నేతలకు క్లాస్ తీసుకున్నట్లు సమాచారం. పార్టీలో అంతర్గతంగా చర్చించాల్సిన అంశాలను బహిరంగ వేదికలు, మీడియా ముందు మాట్లాడటాన్ని కేసీ తప్పుపట్టినట్లు తెలిసింది. డీసీసీ అధ్యక్ష నియామకాల అంశంపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లు రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు. ఈ సందర్భంగా ఇటీవల పలువురు రాష్ట్ర మంత్రులు, నేతల మధ్య పొడచూపిన విభేదాలపై ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. అయితే, వివాదాలను పరిష్కరించే దిశగా తీసుకున్న చర్యలను ఆయనకు రాష్ట్ర నేతలు వివరించారు. సమస్యలపై అంతర్గతంగా చర్చించుకోవాలని, రచ్చకెక్కవద్దని నేతలకు కేసీ ఈ సందర్భంగా సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీలకు 42% రిజర్వేషన్లపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్లపై నవంబర్ 3న హైకోర్టులో విచారణ ఉన్నందున ఆ తర్వాత మరోసారి ఈ అంశంపై చర్చించాలని నిర్ణయించినట్లు సమాచారం. పక్షం రోజుల్లో జిల్లాలకు నూతన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పార్టీ సంస్థాగత నిర్మా ణంలో ప్రధానపాత్ర పోషించే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాలను పక్షం రోజుల్లో పూర్తి చేయాలని ఏఐసీసీ నిర్ణయి ంచింది. రాష్ట్రవ్యాప్తంగా పరిశీలకుల నుంచి అందిన నివేదికలు, స్థానిక సమీక రణలు, నేతల అభిప్రాయాలను పరిగణ నలోకి తీసుకుంటూ సమర్థులైన వ్యక్తులను అధ్యక్షులుగా నియమించాలని నిర్ణయిం చారు. ముందునుంచీ చెబుతున్నట్లుగా పార్టీ పదవుల్లోనూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ, మహిళలకు ప్రాధాన్యమిస్తూ అన్ని వర్గాలవారికి న్యాయం చేయాలని భావిస్తోంది. మీనాక్షి నటరాజన్, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాధన్‌లతో కేసీ వేణుగోపాల్ ఇందిరాభవన్‌లో శనివారం సమావేశమై రెండు గంటలపాటు చర్చించారు. రాష్ట్ర పరిశీలకుల నుంచి వచ్చిన పేర్లను ముందుపెట్టుకొని జిల్లాలవారీగా నేతల నుంచి విడివిడిగా అభిప్రాయాలను సేకరించారు. జిల్లాలవారీగా పరిశీలనకు వచ్చిన అభ్యర్థుల్లో ఒక ఓసీ, ఒక బీసీఈ భేటీలో ప్రధానంగా జిల్లాలవారీగా పరిశీలనకు వచ్చిన ముగ్గురు అభ్యర్థుల పేర్లపై అభిప్రాయాలను సేకరించినట్లు తెలిసింది. ప్రతి ముగ్గురు పేర్లలో ఒక ఓసీ, ఒక బీసీ ఉన్నారని చెబుతున్నారు. జిల్లాల్లో ఉండే కుల సమీకరణలు, అభ్యర్థి బలాబలాలు, పార్టీపై ఉన్న నిబద్ధతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థిత్వాలపై చర్చించారు. మంత్రులు,ఎమ్మెల్యేల బంధువులు, పేర్లు పక్కన పుట్టిన నేపథ్యం కొన్ని జిల్లాల నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల బంధువులు, మిత్రుల పేర్లు రాగా వాటిని పక్కన పెట్టారని, మరికొన్ని జిల్లాల్లో పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్తగా చేరినవారి పేర్లను ప్రత్యేకంగా గుర్తించి జాబితా నుంచి తొలగించారని తెలుస్తోంది. ఇప్పటికే అధ్యక్ష పదవుల్లో ఉన్నవారిని సైతం జాబితాల నుంచి తొలగించి మిగతా పేర్లపైనే ఎక్కువగా చర్చలు జరిగినట్లు తెలిసింది. అభిప్రాయాల సేకరణ ప్రక్రియ పూర్తయిన దృష్ట్యా, ఇందులో 42 శాతం బీసీలు ఉండేలా హైకమాండ్ తన తదుపరి చర్చలు కొనసాగించనుంది. ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక ఓసీ, ఒక బీసీ అధ్యక్షుడు ఉండేలా అభిప్రాయాలు వచ్చినట్లు తెలిసింది. ఈ లెక్కన కచ్చితంగా 9 మంది రెడ్లు, 13–14 మంది బీసీలకు అవకాశం దక్కుతుందని చెబుతున్నారు. జిల్లాస్థాయి సమస్యల పోరాటాలకు డీసీసీలకు పూర్తి స్వేచ్ఛ పార్టీ దీర్ఘకాలిక సంస్కరణల్లో భాగంగా జిల్లా యూనిట్లకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. నియోజకవర్గ అభ్యర్థులు మొదలు, పార్టీ, ప్రభుత్వ నియామకాల్లో వారి సూచనల మేరకే పదవుల పంపకాలు, జిల్లా స్థాయి సమస్యలపై పోరాటాలు చేసే స్వేచ్ఛ వారికి ఇచ్చే దిశగా ఈ భేటీలో సమాలోచనలు జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. సంస్థాగత ఎన్నికల నుంచి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలకు డీసీసీలే జవాబుదారీగా ఉండాలని, వారి అభిప్రాయం మేరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పార్టీ విధానాల రూపకల్పన ఉండేలా భవిష్యత్తులో నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి కేసీతో సంస్థాగత వివరాలపై చర్చించాం. అడిగిన వివరాలు అందిం చాం. సలహాలు, సంప్రదింపులు జరిపాం 'అని తెలిపారు. అయితే, ఎప్పటిలోగా డీసీసీలను ప్రకటిస్తారన్నది మాత్రం చెప్పలేదు. 15 రోజుల్లోగా డీసీసీలను ప్రకటించాలని ఏఐసీసీభావిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# మంత్రి వర్గంలో నామినేటెడ్ రాజకీయ పార్టీ పదవుల్లో పదవుల కేటాయింపుకై ప్రభుత్వానికి అఖిలపక్షానికి విజ్ఞప్తి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రభుత్వ రాజకీయ పార్టీల పరిధిలో నున్న పదవుల్లో 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపుకు ఎవరడ్డు పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ ఉత్తర తెలంగాణలి బీసీలకు స్థానిక ఎన్నికల్లో విద్య ఉపాధి ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కోర్టులు కేంద్రం అడ్డు చెబుతున్నందున రిజర్వేషన్లు అమలు జరగడం లేదని,బీసీలు 57.36 శాతం ఉన్నందున జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ మంత్రి వర్గంలో నామినేటెడ్ పోస్టుల్లో వివిధ పార్టీ పదవుల్లో అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను వివిధ రాజకీయ పార్టీల నేతలను పొలాస నరేందర్ కోరారు. మంత్రివర్గం ఏర్పాటు ,ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులను నియమాకం చేసే పూర్తి అధికారం స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వంకు ఉన్నందున,పార్టీ పదవులను నియమించే అధికారం వివిధ రాజకీయ పార్టీల ఆది నేతలకు ఉన్నందున,బీసీ జనాభా దామాషా ప్రకారం 57.36 శాతం,లేదా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నియమిస్తే, ఏ కోర్టులు, కేంద్రం అడ్డు పడదని ,అడ్డు పడే అధికారం లేనందున భవిష్యత్లో నియమించే పదవుల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం వాటాను,కోటాను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను,అఖిలపక్ష నేతలను,వివిధ రాజకీయ పార్టీల అధినేతలను పొలాస నరేందర్ కోరారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం... సోనియా, రాహుల్‌తో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల

**బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదలతొలి దశ ప్రచారం కోసం 40 మంది అగ్రనేతలను ప్రకటించిన పార్టీ జాబితాలో ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ పేర్లుస్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్, కన్హయ్య కుమార్‌కు కూడా చోటునవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో బీహార్ ఎన్నికల పోలింగ్'ఇండియా' కూటమి సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ప్రకటించిన విపక్షాలు**

**నీలగిరి వార్త ప్రతినిధి**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. తొలి దశ ఎన్నికల కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్లతో కూడిన జాబితాను ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలకు చోటు కల్పించింది.పార్టీ తరఫున ప్రచారం చేయనున్న ప్రముఖులలో కన్హయ్య కుమార్, స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ (రాజేష్ రంజన్) కూడా ఉన్నారు. వీరితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, భూపేష్ బఘేల్, సచిన్ పైలట్, రణ్‌దీప్ సుర్జేవాలా, సయ్యద్ నసీర్ హుస్సేన్ వంటి కీలక నేతలు బిహార్‌లో ప్రచారం నిర్వహించనున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, దిగ్విజయ్ సింగ్, అధిర్ రంజన్



చౌదరి, మీరా కుమార్, తారిఖ్ అన్వర్ కూడా ఈ జాబితాలో ఉన్నారు.బీహార్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి కృష్ణ అల్లవారపు, పీసీసీ అధ్యక్షుడు రాజేష్ రామ్, సీనియర్ నేతలు గౌరవ్ గొగోయ్, మహమ్మద్ జావేద్, అఖిలేశ్ ప్రసాద్ సింగ్ వంటి స్థానిక నేతలకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు భాగస్వాములుగా ఉన్న 'ఇండియా' కూటమి, తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

# పాక్ తప్పు భారత్ కు ఊహించని వరమైంది... ఎలాగంటే!

**ఆపరేషన్ సిందూర్ సమయంలో గురి తప్పిన పాక్ క్షిపణిపంజాబ్‌లో పడిపోవడంతో స్వాధీనం చేసుకున్న భారత దళాలు సెల్ఫ్ డిస్ట్రక్ట్ వ్యవస్థ లేకపోవడంతో దొరికిన కీలక టెక్నాలజీ చైనా తయారీ పీఎల్-15ఈ క్షిపణిపై డీఆర్‌డీవో లోతైన విశ్లేషణ**

**నీలగిరి వార్త ప్రతినిధి**

ఈ రహస్యాలతో మన 'అస్త్ర' క్షిపణిని మరింత బలోపేతం చేసే ప్రయత్నంభారత వైమానిక దళానికి వ్యూహాత్మకంగా పెరగనున్న ఆధిక్యంరక్షణ రంగంలో పాకిస్థాన్ చేసిన ఒక ఘోర తప్పిదం ఇప్పుడు భారత్‌కు ఊహించని వరంగా మారింది. ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన చైనా తయారీ పీఎల్-15ఈ అనే అత్యాధునిక క్షిపణి ఒకటి గురితప్పి భారత భూభాగంలో పడిపోయింది. దానిని స్వాధీనం చేసుకున్న భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) శాస్త్రవేత్తలు, ఆ క్షిపణి సాంకేతిక రహస్యాలను విడమరుస్తూ మన అస్త్రాలను మరింత పదును పెడుతున్నారు.

**ఏం జరిగిందంటే?**

ఈ ఏడాది మే నెలలో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పౌరులను ఉగ్రవాదులు హత్య చేయడంతో, భారత్ ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలు, సైనిక స్థావరాలపై దాడులు నిర్వహించింది. ఈ క్రమంలో ఇరు దేశాల వైమానిక దళాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఆ సమయంలో పాకిస్థాన్ వాయుసేన, భారత యుద్ధవిమానాలను అడ్డుకునేందుకు చైనా నుంచి కొనుగోలు చేసిన పీఎల్-15ఈ క్షిపణులను ప్రయోగించింది. సుమారు 145 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల ఈ క్షిపణులను జేఎఫ్-17 లేదా జె-10సి ఫైటర్ జెట్ల నుంచి ప్రయోగించి ఉండవచ్చని అంచనా.అయితే, ఒక క్షిపణి లక్ష్యాన్ని చేరుకోకుండా పంజాబ్‌లోని హోషియార్‌పూర్ జిల్లాలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో కూలిపోయింది. మే 9న దీనిని గుర్తించిన భారత బలగాలు, వెంటనే దాన్ని స్వాధీనం



చేసుకుని డీఆర్‌డీవోకు అప్పగించాయి. సాధారణంగా ఇలాంటి అధునాతన క్షిపణులకు శత్రువుల చేతికి చిక్కకుండా స్వీయ నాశన వ్యవస్థ (సెల్ఫ్ డిస్ట్రక్ట్ మెకానిజం) ఉంటుంది. కానీ, ఈ పీఎల్-15ఈ క్షిపణికి ఆ వ్యవస్థ లేకపోవడం భారత్‌కు కలిసొచ్చింది. దీంతో దానిలోని సాంకేతిక పరిజ్ఞానం చెక్కుచెదరకుండా మన శాస్త్రవేత్తల చేతికి చిక్కింది.భారత 'అస్త్ర'కు కొత్త బలం

డీఆర్‌డీవో విశ్లేషణలో ఈ చైనా క్షిపణిలో అనేక కీలక సాంకేతిక అంశాలు ఉన్నట్లు తేలింది. ఇందులో ఉండే చిన్నపాటి ఏఈఎస్ఏ రాడార్, శత్రువుల జామింగ్‌ను తట్టుకునే వ్యవస్థ, డ్యుయల్ పల్స్ మోటార్, డేటా లింక్ ఎన్‌క్రిప్షన్ వంటివి భారత క్షిపణి టెక్నాలజీ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడనున్నాయి.ప్రస్తుతం భారత్ 100 కిలోమీటర్ల పరిధి గల 'అస్త్ర మార్క్-1' క్షిపణులను వినియోగిస్తోంది. ఇప్పుడు 200 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల 'అస్త్ర మార్క్-2'ను అభివృద్ధి చేస్తోంది. పీఎల్-15ఈ నుంచి సేకరించిన సమాచారంతో మార్క్-2 చోదక వ్యవస్థను, గైడెన్స్ సిస్టమ్‌ను, ఎలక్ట్రానిక్ రక్షణ వ్యవస్థలను మరింత మెరుగుపరచనున్నారు. పాకిస్థాన్ చేసిన ఈ చిన్న పొరపాటు, భవిష్యత్ గగనతల యుద్ధాల్లో భారత వాయుసేనకు చైనా-పాకిస్థాన్‌లపై స్పష్టమైన ఆధిక్యాన్ని అందిస్తుందని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# విద్యార్థిని వాట్సాప్, ఫొటో గ్యాలరీ చెక్ చేసిన ప్రిన్సిపాల్ పై వేటు

**స్కూల్‌కు ఫోన్ తెచ్చిన విద్యార్థినిపై ప్రిన్సిపాల్ చర్యఅమ్మాయి ఫోన్ లాక్కొని వాట్సాప్, గ్యాలరీ చెక్ విద్యార్థిని గోప్యతకు భంగం కలిగించారని తల్లిదండ్రుల ఆందోళన విద్యాశాఖకు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశంవిచారణలో తప్పు అంగీకరించిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసిన అధికారులు**

**నీలగిరి వార్త ప్రతినిధి**

పాఠశాలకు ఫోన్ తీసుకొచ్చిన ఓ విద్యార్థిని పట్ల అనుచితంగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్‌పై రాజస్థాన్ విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. విద్యార్థిని వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించారనే ఆరోపణలతో జోధ్‌పూర్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాల యాక్టింగ్ ప్రిన్సిపాల్‌ను శనివారం సస్పెండ్ చేశారు.వివరాల్లోకి వెళితే, జోధ్‌పూర్‌లోని పీఎం శ్రీ మహాత్మా గాంధీ ప్రభుత్వ పాఠశాలలో 11వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని శనివారం స్కూల్‌కు మొబైల్ ఫోన్ తీసుకొచ్చింది. ఈ విషయం గమనించిన యాక్టింగ్ ప్రిన్సిపాల్ షకీల్ అహ్మద్, ఆమె నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఫోన్ లాక్ తీసి, అందులోని వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలతో పాటు కాల్ వివరాలు, గ్యాలరీని కూడా తనిఖీ చేశారు. అంతేకాకుండా, క్లాసులో ఆమె పక్కన కూర్చునే అబ్బాయి గురించి కూడా ప్రశ్నించినట్లు ఆరోపణలు వచ్చాయి.ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన విద్యార్థిని, విషయాన్ని తన తల్లిదండ్రులకు తెలియజేసింది. వెంటనే పాఠశాలకు చేరుకున్న కుటుంబసభ్యులు, ప్రిన్సిపాల్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఫోన్‌లో ఏవైనా వ్యక్తిగత వివరాలు ఉంటే ప్రిన్సిపాల్ వాటిని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని ఆరోపిస్తూ విద్యాశాఖకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి



విచారణకు ఆదేశించారు. విచారణలో ప్రిన్సిపాల్ షకీల్ అహ్మద్ తన తప్పును అంగీకరించారు. పాఠశాలలో పరీక్షలు జరుగుతున్నందున, విద్యార్థిని రీల్స్ ఏమైనా రికార్డ్ చేసిందేమోననే అనుమానంతోనే ఫోన్ చెక్ చేశానని తన రాతపూర్వక వాంగ్మూలంలో పేర్కొన్నారు. అయితే, ఆయన చర్య విద్యార్థిని గోప్యతకు భంగం కలిగించడమేనని నిర్ధారించిన సెకండరీ ఎడ్యుకేషన్ డైరెక్టర్, తక్షణమే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# భారతీయ తాత్వికంలో 'బౌద్ధమతం' ప్రాపంచికతబౌద్ధం హేతు భౌతికవాద భావనలు



బౌద్ధం హేతువాద భావనలపై నిర్మించబడింది. బౌద్ధం పూర్తిగా భౌతిక వాదంపై నిలబడింది. మాయలను, అతీంద్రియ శక్తులను పూర్తిగా నిరాకరించింది. మానవతీతమైన దైవశక్తిని తిరస్కరించింది. మానవుని కేంద్రంగా చేసుకొని సమాజం సజావుగా నడవడానికి మనిషి ఆనందంగా జీవించడానికి ఒక ప్రాపంచిక దృక్పథాన్నిఅందించింది బౌద్ధం. ఆత్మ, పరమాత్మ మోక్షం లాంటి విషయాలను పక్కన పెట్టింది. బహుజనుల హితం కోసం,బహుజనుల సుఖం కోసం ధర్మాన్ని బోధించాలని బుద్ధుడు తన శిష్యులను కోరాడు.

**బౌద్ధం సమతా భావం**

బౌద్ధంలో మరొక సుగుణం సమతాభావం .సమతా వాదం ఇరవై శతాబ్దంలో వచ్చిన భావన,బుద్ధుడు 3500 సంవత్సరాల క్రిందటే సమతావాద భావాలను ప్రవే శపెట్టాడు. స్త్రీ పురుషుల మధ్య తారతమ్యాలను గాని, పేదరికాన్నిగాని,అగ్రవర్ణ నిమ్నవర్గ మనే అంతరాలుగాని చూడలేదు. అలాంటి బేధభావాలు లేకుండా తన సంఘంలో చేరేవాందరిని సమానంగా చూశాడు. అందరిని చూడమన్నాడు. అందువల్లనే తొలి బౌద్ధాన్ని ఆదిమ కమ్యూని జమని చరిత్రకారులు భావిస్తారు.ఈ ప్రపంచం శాశ్వతం కాదని, ప్రపంచంలో ప్రతిదీ మార్పు చెందుతుందని బుద్ధుడు చెప్పాడు.ఈ విషయాన్నేమార్క్స్ ప్రపంచంలో మారనిదల్లా మార్పేనని చెప్పినాడు.కాకపోతే ప్రపంచంలోని ప్రతిమార్పు రెండు విరుద్ధశక్తుల ఘర్షణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని మార్క్స్ శాస్త్రీయ నిర్ధారణ చేశాడు. బుద్ధుడు చెప్పిన మార్పుప్రకారం పాత సమాజం మారి కొత్త సమాజం వస్తుందనే అర్థాన్ని బుద్ధుడు చెప్పినట్లుగా మనం అర్థంచేసుకోవచ్చు.

**మానవుని అసలైన లక్ష్యం మానవశక్తుల వికాసం.**

ఈ లక్ష్యాన్ని బౌద్ధం మనకు అందిస్తుందనేది నిర్వివాదాంశం.మానవశక్తుల వికాసానికి బౌద్ధం మానసిక నైతికభావాలను పెంపొందించుటలో శ్రద్ధ వహించింది.బుద్ధుడు తన ధర్మాలన్నింటికి నైతికతను ప్రాతిపదికగాతీసుకున్నారు. ఒకరు వంద సంవత్స రాలు బ్రతికి వేల కొలది మూగ జీవులను దేవతలకు బలిచ్చినా,ఇదే ప్రేమతో ఒక్క జీవి ప్రాణాన్ని కాపాడిన ఫలితాన్ని అతనికి ఇవ్వలేవని బౌద్ధధర్మం చెపుతుంది. మనిషిని,అతని చెడు ఆలోచనలు, కుటిల చర్యలు మలినపరుస్తాయి.అంతేగాని కేవలం మాంసా హారం తినడం ద్వారా మలినమైపోదని బౌద్ధం స్పష్టం చేసింది. సరదా కోసం, బలికోసం, యుద్ధం కోసం జరిగే ప్రాణహానిని బౌద్ధం పూర్తిగా నిరాకరించింది.

దొంగత నాన్ని, దోపిడిని బౌద్ధం విషే ధించింది. దోపిడిని వ్యతిరేకించింది. దురాశా పూరితమైన వ్యాపారలాభం, దురాక్రమణ చేసే సామ్రాజ్యవాదం, దొంగతనం, దోపిడీల కొనసాగింపే. తమ వ్యాపార లాభాల కోసం సంపన్న దేశాలు ప్రపంచీకరణను వర్ధమాన పేదదేశాలపై రుద్దోచుకుంటున్నాయి.దీనిని బౌద్ధం ముందు నుంచి వ్యతిరేకిస్తూ వస్తోంది. కాకపోతే బౌద్ధ దేశాలుగా ఉన్న థాయ్ లాండ్,శ్రీలంకమొదలైన దేశాలు ప్రపంచీకరణ దోపిడిని ప్రతిఘటించకపోవడం శోచనీయం.

**అక్రమ సంబంధాలు అనర్థదాయకం**

అక్రమ సంబంధాలు అనర్ధదాయకమని బౌద్ధమే గాక అన్ని మతాలు చెప్పినాయి. మత ధర్మాలు ఎంతోఘోషించినా అక్రమ సంబం ధాలు నేడు సర్వవ్యాపితమైపోయాయి. మానవ సంబంధాలన్ని డబ్బు సంబంధాలుగా మారిపోవడమే దీనికి కారణం. పెళ్ళిళ్ళు ప్రేమ,ఆప్యాయత, అనురాగం అనే పునాదులపై కాకుండా కట్నకానుకలు,కుల సంబంధమైన, మతపరమైన పునాదులపైన జరుగుతుండడమే ఈ అక్రమ సంబంధాలకు కారణం. మాన వాళి మనుగడవివాహం ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యం కోసం భాగస్వామి ఎంపికలో ఆరోగ్యం, ఆలోచన, హృదయస్పందనకు నేడు చోటు లేకుండా పోయింది. స్వాములు, బాబాలు చేసే లైంగిక కార్యకలాపాలు ధర్మ ప్రవర్తకులను నివ్వెరపరుస్తు న్నాయి. ధర్మ మార్గంలో నడిచేవా రందరూ ఆమోద యోగ్యమైన సెక్సును పాటించడం అవసరమని బౌద్ధం చెప్పింది. మత్తు పదార్థాలను సేవించ రాదని చెపుతుంది. బౌద్ధం.భారతదేశంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని పాటించినవారు బౌద్ధులే. నేడు మద్యాన్ని ప్రభుత్వాలే ఒక ఆదాయవనరుగా భావించి విపరీతంగా లక్ష్యాలను నిర్ణయించుకొని మద్యాన్ని విక్రయిసు_న్నాయి. అలాగే చాలా బౌద్ధదేశాల్లో కూడా మద్యం విక్రయం అపారంగా ఉంది.ఇది ఎంతో విస్మయాన్ని కలిగించే అంశం. బౌద్ధం సమాజానికి, పాలకులకు సమానంగా ఈ ధర్మాన్నిచెప్పింది. సత్యాన్ని విదక్షణతో చెప్పు కాని ఎల్లప్పుడు సత్యాన్నే పలుకు,అమరత్వం కంటే సత్యాన్ని ప్రేమించు.నీకు ప్రమాదకరమైనా ఇతరులకు ప్రయోజనకరంగా వుంటే నిజాన్ని నిర్భయంగా చెప్పు' అని బౌద్ధ ధర్మం చెపుతుంది.మనుధర్మం మాత్రం 'కామ సుఖాల్ని పొందటానికి, బ్రాహ్మణుని రక్షణ కోసం అబద్దాలాడవచ్చని చెప్పింది'. వెయ్యి అబద్ధాలాడైనా వివాహం జరిపించమని చెప్పింది.ఇది నైతిక సూత్రాల ఉల్లంఘనే.

**బౌద్ధంలో లింగ వివక్షకు తావు లేదు**

బౌద్ధంలో కుల వివక్షత లేదు, లింగ వివక్షత అసలేలేదు. స్త్రీలను పురుషులతో పాటు సమానంగా చూసింది బౌద్ధం. అలాగే బ్రాహ్మణునికి, చండాలునికి మధ్య ఉన్న తేడాలు కూడా బౌద్ధం చూడలేదు.బుద్ధుడు తాను చెప్పిన ధర్మానికి అనుగుణంగా తన బౌద్ధ సంఘంలోకి అంగులీమాలుడనే భయంకర నేరస్థుడ్ని,చండాల యువకుడుసునీతను,బెస్త వాడైన స్వాతిని,పశువుల కాపరి నందుని, మంగలి ఉపాలిని చేర్చుకున్నాడు. అలాగే నాట్య కళాకారిణి ఆమ్రపాలిని, వ్యభిచారిణి విమలను, బానిసకూతురు పూర్ణను,వేటగాని కుమార్తె రంపాను తన బిక్షుణి సంఘంలో చేర్చుకున్నాడు. బౌద్ధ దేశాల్లో స్త్రీలకు ఎలాంటి ఆంక్షలు లేవు. శ్రీలంకలో స్త్రీలకు స్వేచ్ఛ, సమానత్వాలు చాలాకాలం నుంచే వున్నాయి. థాయిలాండ్ లో స్త్రీలు అనేక సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. ఇది బౌద్ధం అందించిచన గొప్ప సుగుణం.మన దేశంలో బౌద్ధ ప్రభావం అంతరించడం వల్ల నిచ్చెనమెట్ల కులవ్యవస్థ,లింగవివక్ష ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

**మానవ జీవితం నైతికత**

నైతికతకు అసలైన ప్రమాణం మానవ జీవితమే కావాలి. అంతేకాని వేదాల్లో చెప్పినారనో,స్మృతుల్లోచెప్పినారనో,నైతికతను నిర్ణయించరాదని బౌద్ధం చెపుతుంది.బౌద్ధంలో నైతికత వ్యక్తి కేంద్రమైనది. ఆచరణలో దాని ప్రతిఫలం పరోపకారం. ఇతరులను ప్రేమించ టానికి, మనిషికి సహజాతంగా ఉన్న మాన వీయ గుణాన్నిపెంపొందించటానికి నైతికత దోహదం చేస్తుంది. ప్రజ్ఞ,స్వేచ్ఛ, సౌంద ర్యంలో పరిపూర్ణత సాధించటమే మనిషి అంతిమ లక్ష్యం. బౌద్ధంలోని ఆదర్శ మానవత్వం మనిషిలో ఇలాంటి గుణాలను ప్రేరేపిస్తుంది. మనం చనిపోవటం ఖాయం.కాబట్టి తిని తాగి సుఖాలు అనుభవించుదామని భౌతికవాదులైన చార్వాకులుచెప్పేవారని ప్రాచీన గ్రంథాలు చెపుతున్నాయి.ఈ సుఖవాదాన్ని బౌద్ధం తిరస్కరించింది. నియమబద్ధ జీవితం ద్వారానే మనిషి సోమరితనాన్ని, కోపాన్ని, వదలి పెట్టగలడని బౌద్ధం చెపుతుంది. ఆత్మనిగ్రహం వస్తుంది.కోపంనశించి ప్రేమగా వుంటారు. అందరిచేత గౌరవింపబడతారు. ప్రపంచం ఏర్పడిన నాటి నుండి ప్రతిదీ ఒక పరిణామక్రమంలో జరిగింది. వానరుడు వరుడుగా మారే క్రమంలో మనిషి తనలోని జంతు లక్షణాలను ఒక్కొక్కదాన్ని వదులు కుంటూ వైతికతను జీవన సూత్రంగా చేసుకున్నాడు.సమాజంలోమంచి పనులు చేయడం ద్వారా దుఃఖవిముక్తి పొందడానికి మార్గాన్ని ఏర్పరచుకోవచ్చని బౌద్ధం చెప్పుతుంది.

**బుద్ధుడు సత్యానుసారం**

బుద్ధుడు చెప్పిన కొన్ని సత్యాలసారం ప్రపంచంలో కనిపించే విషయాలను ఉన్నది ఉన్నట్లుగా చూడాలి.మన స్వంత ఆలోచనలను చొప్పించరాదు,ఆపాదించరాదు.దీనినే మనం వస్తుగత పద్ధతి అని అంటాం.స్వీయమానసిక ధోరణి పనికిరాదు.శాస్త్రీయ ఆలోచనకు ఇది తొలి మెట్టు. ప్రకృతిలోని ప్రతిదీ వివిధ కారణాల ద్వారాలనే అస్థిత్వంలోకి వస్తుంది.ఇది కార్యాకరణ సంబంధాన్ని తెలియజేస్తుంది. హేతువాద భావాలకు ఇది ప్రాతిపదిక. ప్రపంచంలోని ప్రతి వస్తువు మార్పు చెందక తప్పదు. దీనిని మార్క్స్ కొంత మార్పు చేశాడు. వస్తువులోని మార్పు అంతర్గత,బాహ్య ఘర్షణ కారణాల వలన జరుగుతుందన్నాడు.జీవాత్మ పరమాత్మ అనేవి లేవు. ఇవి కేవలం భావాలలో ఉన్నవే తప్ప వాస్తవం కాదు. అజ్ఞానం (అవిద్య) కారణంగానే ప్రజలంతా శారీరక మానసిక దు:ఖాలు అనుభవిస్తున్నారు.ఏదో దానంతటదే జరుగదు.ప్రతి మార్పు మరొకదానితో పరస్పర సంబంధం కలిగి ఉంటుంది.ఐన్ స్టీన్ సాపేక్షతాసిద్ధాంతం దీనిని ధృవపరుస్తోంది.

**బుద్ధుడి మార్గాలు....**

బుద్ధుడు మనిషి ప్రవర్తనను నియంత్రించుకోవడానికి ఎనిమిది మార్గాలను వివరించాడు.అవన్ని పూర్తిగానైతికత మీద ఆధారపడినవే.ఈ మార్గాలతో పాటు ధ్యానాన్ని ప్రవేశపెట్టాడు బుద్ధుడు.దీనిని విపస్సన ధ్యానం అంటారు.ఈ ధ్యానం అతీంద్రియ శక్తులను సాధించేందుకు కాదు.మన ఆలోచనలను సంకల్పం ద్వారా ప్రవర్తనను క్రమబద్ధం చేసు కోవచ్చు. అందువల్ల బౌద్ధంలో ధ్యానానికి ప్రముఖ స్థానం ఉంది.బుద్ధుడు తాను చెప్పినవే సత్యాలుగా తీసుకోవాలని చెప్పలేదు.ఎవరికి వారు తమ అనుభవం ద్వారాసత్యాన్ని గ్రహించాల న్నాడు. ప్రపంచం శాశ్వతమా ? అశా శ్వతమా ? విశ్వం పరిమితమా ? అపరి మితమా ? లాంటి ప్రశ్నలు మన జీవనయానానికి ఏమాత్రం తోడ్పడవన్నాడు. ఆనాటి సమాజానికి బుద్ధుడు చెప్పింది సరి పోయింది. కాకపోతే విశ్వం గురించి ఏర్పడిన ప్రశ్నలతోనే మానవ విజ్ఞానం,మేధస్సు వికసించింది.సమాజానికి శక్తినిచ్చే న్యాయం, సహనం, ప్రేమ,మైత్రి దయ సోదరభావం మొదలైన గుణాలను అలవర్చుకోవాలని బుద్ధుడు చెప్పాడు.

# మెడపై ముడతలా...? ఈ సింపుల్ ఎక్సర్ సైజులు ట్రై చేయండి!

వయసుతో పాటు వచ్చే మెడ ముడతలకు సహజ పరిష్కారం

మెడ కండరాలను బలోపేతం చేసే నాలుగు సులువైన వ్యాయామాలు

'టర్కీ నెక్' సమస్యను తగ్గించే ఫోర్‌హెడ్ పుష్, చూయింగ్ టెక్నిక్స్

క్రమం తప్పకుండా చేస్తే మెడ చర్మం బిగుతుగా మారుతుంది

ముఖ వ్యాయామాలు ఫలితాలిస్తాయని అధ్యయనాల వెల్లడి

వ్యాయామాలతో పాటు మంచి జీవనశైలి పాటించడం కూడా ముఖ్యం

నీలగిరి వార్త ప్రతినిధి

వయసు పెరుగుతున్న కొద్దీ చాలామంది ఎదుర్కొనే సమస్యల్లో మెడపై ముడతలు, చర్మం సాగడం ఒకటి. దీనివల్ల మెడ భాగంలో గీతలు ఏర్పడి, వృద్ధాప్య ఛాయలు త్వరగా కనిపిస్తాయి. దీనినే 'టర్కీ నెక్' అని కూడా పిలుస్తుంటారు. ఇది చాలామందిలో ఆత్మవిశ్వాసాన్ని తగ్గిస్తుంది. అయితే, కంగారు పడాల్సిన అవసరం లేదు. కొన్ని సులభమైన వ్యాయామాలను రోజూ చేయడం ద్వారా ఈ సమస్యను సహజంగానే తగ్గించుకుని, మెడ చర్మాన్ని బిగుతుగా మార్చుకోవచ్చు.ముఖ, మెడ భాగాల్లో చేసే వ్యాయామాల వల్ల కండరాలు బలపడి, చర్మం బిగుతుగా మారుతుందని కొన్ని అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. జేఏఎంఏ డెర్మటాలజీలో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం, మధ్య వయసు మహిళలు క్రమం తప్పకుండా ముఖ వ్యాయామాలు చేయడం వల్ల వారి చర్మం టోన్‌లో స్పష్టమైన మెరుగుదల కనిపించింది. ఈ వ్యాయామాలు మెడ కండరాలను ఉత్తేజపరిచి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఫలితంగా మెడ భాగం యవ్వనంగా, ఆరోగ్యంగా కనిపిస్తుంది.

### మెడ చర్మాన్ని బిగుతుగా మార్చే వ్యాయామాలు

### 1. ఫోర్‌హెడ్ పుష్

ఈ వ్యాయామం మెడ ముందు, వెనుక భాగంలోని కండరాలను బలపరుస్తుంది. మీ అరచేతిని నుదుటిపై ఉంచి, తలను నెమ్మదిగా ముందుకు నెట్టడానికి ప్రయత్నించాలి. అదే సమయంలో, చేతితో తల ముందుకు రాకుండా నిరోధించాలి. ఈ భంగిమలో 10 సెకన్ల పాటు ఉండాలి. ఆ తర్వాత రెండు చేతుల వేళ్లను కలిపి తల వెనుక ఉంచి, తలను వెనక్కి నెట్టడానికి ప్రయత్నిస్తూ, చేతులతో ఆపాలి. ఇలా చేయడం వల్ల మెడ కండరాలు దృఢంగా మారి, చర్మం సాగడం తగ్గుతుంది.

### 2. హ్యాంగింగ్-హెడ్ మెథడ్

మంచం లేదా ఏదైనా గట్టి ఉపరితలంపై వెల్లకిలా పడుకుని, మీ తల అంచు నుంచి కిందకు వేలాడేలా ఉంచాలి. ఇప్పుడు నెమ్మదిగా మీ గడ్డాన్ని ఛాతీ వైపుకు తీసుకురావడానికి ప్రయత్నించాలి. కొన్ని సెకన్ల పాటు ఆగి, మళ్లీ యథాస్థితికి రావాలి. ఇలా కనీసం 10 సార్లు చేయడం వల్ల మెడ ముందు భాగంలోని కండరాలు బలపడి, చర్మం బిగుతుగా మారుతుంది.

### 3. చూయింగ్ వ్యాయామం

నిటారుగా కూర్చుని, తలను వెనక్కి వంచి, పైకప్పు వైపు చూడాలి. ఇప్పుడు నోరు మూసి ఉంచి, ఏదో నములుతున్నట్లుగా 20 సార్లు చేయాలి. ఇది దవడ, మెడ కండరాలను ఒకేసారి ఉత్తేజపరుస్తుంది. ఫలితంగా దవడకు మంచి ఆకృతి రావడంతో పాటు, మెడపై ఉన్న ముడతలు తగ్గుముఖం పడతాయి.

### 4. చిన్-ఫర్మింగ్ వ్యాయామం

గడ్డం, మెడ కండరాలను బలోపేతం చేయడానికి ఈ వ్యాయామం ఉపయోగపడుతుంది. గడ్డాన్ని పైకి ఎత్తడం లేదా చేతితో గడ్డాన్ని ఎత్తడం వంటి కదలికల ద్వారా మెడ భాగంలోని చర్మం బిగుతుగా మారుతుంది.

### మంచి ఫలితాల కోసం చిట్కాలు

ఈ వ్యాయామాలను రోజూ లేదా వారానికి కనీసం మూడు, నాలుగు సార్లు అయినా చేయాలి. వ్యాయామాలతో పాటు నిటారుగా కూర్చోవడం, నిలబడటం కూడా ముఖ్యం. వంగి కూర్చోవడం వల్ల మెడపై ముడతలు మరింత పెరిగే అవకాశం ఉంది. అలాగే, రోజూ తగినన్ని నీళ్లు తాగడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం వల్ల చర్మం కాంతివంతంగా, బిగుతుగా ఉంటుంది. ఓపికతో ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేస్తే మెడపై గీతలు తగ్గి, యవ్వనమైన రూపం మీ సొంతమవుతుంది.



# ప్రజల మన్ననలను పొందిన రాజకీయవేత్త నీలం సంజీవరెడ్డి



భారత రాష్ట్రపతి గా, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గా, లోక్‌సభ సభాపతి గా, ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, సంయుక్త మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా, కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడిగా వివిధ పదవులను అలంకరించి, ప్రజల మన్ననలను పొందిన రాజకీయవేత్త నీలం సంజీవరెడ్డి. ఒక్క సారి ఎం .ఎల్.ఎ ఐతే కోట్లకి పడగలు ఎత్తుతు రాజకీయ వారసత్వాన్ని ప్రోత్సహిస్తున్న తరుణంలో వాటిని వ్యతిరేకించి ఎలాంటి హంగు ఆర్భాటాలకి పోకుండా నిస్వార్థ సేవలు అందించిన ప్రజా నాయకుడు నీలం సంజీవ రెడ్డి. ముఖ్యంగా లోకసభాపతిగా ఎన్నిక కాగానే తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి అధికారపక్ష –ప్రతిపక్షం మంచి వాతావరణం ఏర్పరచి స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన రాయలసీమ రాజకీయ ఆణిముత్యం మన నీలం సంజీవరెడ్డి. అనంతపురం జిల్లా, ఇల్లూరు గ్రామంలో 1913, మే 19 న రైతుబిడ్డగా సంజీవరెడ్డి జన్మించాడు. మద్రాసు దివ్యజ్ఞాన సమాజం పాఠశాలలోను, అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోను చదువుకున్నాడు. 1935 జూన్ 8 న నాగరత్నమ్మను పెళ్ళి చేసుకున్నాడు. వారికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.1929 లోనే మహాత్మా గాంధీ స్ఫూర్తితో చదువును పక్కనపెట్టి రాజకీయాల్లో చేరి స్వాతంత్ర్య పోరాటం వైపు దృష్టి సారించాడు. 1982 లో రాష్ట్రపతి పదవినుండి దిగిపోయాక, రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుని బెంగుళూరులో స్థిరపడ్డాడు. 1996 జూన్ 1 న నీలం సంజీవరెడ్డి మరణించాడు. బెంగుళూరులో కాక్స్ టౌనులో ప్రభుత్వం అతనికి సమాధి నిర్మించింది.

# అక్టోబరులో వెల్లువెత్తిన టూవీలర్ అమ్మకాలు... కారణం ఇదే!

అక్టోబర్‌లో రికార్డు స్థాయికి చేరిన టూవీలర్ రిజిస్ట్రేషన్లు

జీఎస్టీ 2.0తో వాహనాల ధరలు తగ్గడమే ప్రధాన కారణం

పండగ సీజన్ డిమాండ్‌తో మరింత ఊపందుకున్న అమ్మకాలు

ఈ ఏడాదిలో అత్యధికంగా 1.85 మిలియన్ యూనిట్ల నమోదు

సెప్టెంబర్‌లోనే హీరో, బజాజ్, రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాల్లో వృద్ధి

ప్యాసింజర్ కార్ల సేల్స్ తగ్గినా, టూవీలర్ల జోరు

నీలగిరి వార్త ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0, పండగ సీజన్ డిమాండ్ కలిసి రావడంతో ద్విచక్ర వాహన మార్కెట్ కొత్త ఉత్సాహంతో దూసుకెళుతోంది. అక్టోబరు నెలలో ఏకంగా 18.5 లక్షల (1.85 మిలియన్) వాహనాలు రిజిస్టర్ అయ్యాయి. ఈ ఏడాదిలో ఒక నెలలో నమోదైన అత్యధిక రిజిస్ట్రేషన్లు ఇవే కావడం విశేషం. వాహన్ పోర్టల్ డేటా ప్రకారం ఈ విషయం వెల్లడైంది.ఇటీవల జీఎస్టీ 2.0 విధానంలో భాగంగా 350ఇంజిన్ సామర్థ్యం వరకు ఉన్న మోటార్‌సైకిళ్లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి ప్రభుత్వం తగ్గించింది. దీంతో వాహనాల ధరలు గణనీయంగా తగ్గి, కొనుగోలుదారుల్లో ఆసక్తి పెరిగింది. దీనికి తోడు దీపావళి పండగ సీజన్ కావడంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అమ్మకాలు ఊపందు కున్నాయి. సెప్టెంబరు నెల నుంచే టూవీలర్ మార్కెట్‌లో సానుకూల వాతావరణం కనిపిస్తోంది. గత ఏడాదితో పోలిస్తే సెప్టెంబరులో కంపెనీల నుంచి డీలర్లకు సరఫరా అయ్యే వాహనాల (డిస్పాచ్) సంఖ్య 9 శాతం పెరిగి, 2 మిలియన్ల మార్కును దాటింది. దేశంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ సెప్టెంబర్‌లో 5 శాతం వృద్ధితో 6,47,582 యూనిట్లను విక్రయించింది. అదే నెలలో కంపెనీ రిజిస్ట్రేషన్లు 19 శాతం పెరిగి 3,23,230 యూనిట్లకు చేరాయి.ఇక ఇతర ప్రధాన కంపెనీల విషయానికొస్తే, హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా అమ్మకాలు 3 శాతం పెరిగి



5,05,000 యూనిట్లుగా నమోదు కాగా, టీవీఎస్ మోటార్ అమ్మకాలు 12 శాతం వృద్ధితో 4,13,000 యూనిట్లకు చేరాయి. బజాజ్ ఆటో 5 శాతం వృద్ధితో 2,73 ,000 యూనిట్లు, ఐషర్ మోటార్స్‌కు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలు ఏకంగా 43 శాతం వృద్ధితో 1,13,000 యూనిట్లుగా నమోదయ్యాయి.సెప్టెంబర్ ఆరంభంలో శ్రాద్ధ పక్షం (పితృ పక్షం) కారణంగా అమ్మకాలు కాస్త నెమ్మదించినా, పండగ సీజన్ మొదలవగానే ఒక్కసారిగా పుంజుకున్నాయని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. "జీఎస్టీ తగ్గింపు, కొత్త మోడళ్ల విడుదల, పండగ ఆఫర్లు కలిసి వినియోగదారుల్లో కొనుగోలు సెంటిమెంట్‌ను బలంగా పెంచాయి" అని ఓ విశ్లేషకుడు పేర్కొన్నారు.యాక్సిస్ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం, గత నెలలో మొత్తం ఆటోమొబైల్ రంగంలో మిశ్రమ ఫలితాలు కనిపించాయి. టూవీలర్లు, త్రీవీలర్లు, వాణిజ్య వాహనాల అమ్మకాలు బలంగా పెరిగినప్పటికీ, ప్యాసింజర్ కార్ల విక్రయాలు మాత్రం గతేడాదితో పోలిస్తే తగ్గుముఖం పట్టాయి.

# నీటి అడుగున నిఘా కోసం దెయ్యం రోబో.. చైనా శాస్త్రవేత్తల అద్భుతం!

సముద్ర గర్భంలో రహస్య మిషన్ల కోసం జెల్లీఫిష్ రోబో

చైనా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన 'అండర్‌వాటర్ ఫాంటమ్'-నిజమైన జెల్లీఫిష్‌ను పూర్తిగా పోలిన

పారదర్శక నిర్మాణంకెమెరా, ఏఐ చిప్‌తో లక్ష్యాలను గుర్తించగల సామర్థ్యం

సముద్ర జీవులకు ఎలాంటి హాని లేకుండా పర్యవేక్షణ

నార్త్‌వెస్టర్న్ పాలిటెక్నికల్ యూనివర్సిటీ పరిశోధకుల ఆవిష్కరణ

నీలగిరి వార్త ప్రతినిధి

సముద్ర గర్భంలో రహస్య ఆపరేషన్లు, నిఘా కార్యకలాపాల కోసం చైనా శాస్త్రవేత్తలు ఒక ప్రత్యేకమైన రోబోను అభివృద్ధి చేశారు. చూడటానికి అచ్చం నిజమైన జెల్లీఫిష్‌లా కనిపించే ఈ రోబోను "అండర్‌వాటర్ ఫాంటమ్" (కనిపించని దెయ్యం) అని పిలుస్తున్నారు. సముద్ర పర్యావరణానికి, జీవులకు ఎలాంటి హాని కలగకుండా ఇది తన పని తాను చేసుకుపోవడం దీని ప్రత్యేకత.చైనాలోని నార్త్‌వెస్టర్న్ పాలిటెక్నికల్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకుడు టావో కాయ్ నేతృత్వంలోని బృందం ఈ బయోనిక్ జెల్లీఫిష్‌ను రూపొందించింది. హైడ్రోజెల్ ఎలక్ట్రోడ్ అనే ప్రత్యేక పదార్థంతో దీని పారదర్శక శరీరాన్ని, టెంటకిల్స్‌ను తయారు చేశారు. ఇది నీటిలో కదులుతున్నప్పుడు నిజమైన జెల్లీఫిష్‌కు, దీనికి తేడాను గుర్తించడం చాలా కష్టం. 120 మిల్లీమీటర్ల వ్యాసం, కేవలం 56 గ్రాముల బరువుతో ఇది చాలా కాంపాక్ట్‌గా ఉంటుంది.ఈ రోబో పనితీరు గురించి టావో కాయ్ వివరిస్తూ, "ఇది చాలా తక్కువ విద్యుత్‌ను వినియోగించుకుంటుంది. దాదాపు శబ్దం చేయకుండా పనిచేస్తుంది. దీని స్వరూపం నిజమైన జీవిలాగే ఉండటం వల్ల సముద్ర గర్భంలో రహస్య నిఘాకు, సున్నితమైన పర్యావరణ వ్యవస్థలను పరిశీలించడానికి, నీటి అడుగున ఉన్న నిర్మాణాలను కచ్చితత్వంతో తనిఖీ చేయడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది" అని సైన్స్ అండ్ టెక్నాలజీ డైలీకి తెలిపారు.ఈ రోబోలో ఒక కెమెరా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చిప్‌ను అమర్చారు. మెషిన్ లెర్నింగ్ ద్వారా ఇది నీటి అడుగున ఉన్న లక్ష్యాలను స్వయంగా గుర్తించగలదు. జెల్లీఫిష్ నాడీ సంకేతాలను అనుకరించే ఎలక్ట్రోస్టాటిక్ హైడ్రాలిక్ యాక్యుయేటర్ సాయంతో ఇది కదులుతుంది. ఇటీవలే చైనా ప్రభుత్వ బ్రాడ్‌కాస్టర్ సీసీటీవీలో ప్రసారమైన ఒక సైన్స్ కార్యక్రమంలో ఈ రోబో సామర్థ్యాలను ప్రదర్శించారు. నీటి ప్రవాహంలో మార్పులు వచ్చినా స్థిరంగా ఉండటం, క్లౌన్‌ఫిష్ వంటి నిర్దిష్ట జీవులను కచ్చితత్వంతో గుర్తించడం వంటివి చేసి చూపించారు.నార్త్‌వెస్టర్న్ పాలిటెక్నికల్ యూనివర్సిటీ రోబోటిక్స్, ఏరోస్పేస్ రంగంలో అత్యాధునిక పరిశోధనలకు ప్రసి ద్ధి చెందింది. పక్షులు, కీటకాలను పోలిన రోబోలను తయారు చేయడంలో ఈ సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉంది. సముద్ర గర్భంలో అన్వేషణకు సంబంధించిన ఇంధన సామర్థ్యం, నిశ్శబ్ద పనితీరు వంటి సవాళ్లను అధిగమించడంలో ఈ జెల్లీఫిష్ రోబో ఒక కీలక ముందడుగు అని నిపుణులు భావిస్తున్నారు.



# మొంథా తుపాను ప్రభావం... ఏపీలోని పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు

బంగాళాఖాతంలో 'మొంథా' తుఫానుకాకినాడ జిల్లాలో అత్యధికంగా 5 రోజుల సెలవులుతీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని

హెచ్చరికఅధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన ప్రభుత్వం అక్టోబర్ 28న తీరం దాటే అవకాశం

నీలగిరి వార్త ప్రతినిధి

'మొంథా' తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై అత్యధికంగా ఉంటుందని వాతావరణ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పలు జిల్లాల్లోని పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. జిల్లాల వారీగా సెలవుల వివరాలుతుఫాను తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం వివిధ జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. ఆయా జిల్లాల్లో వర్షపాతాన్ని బట్టి సెలవుల సంఖ్యను నిర్ణయించారు.5 రోజులు: కాకినాడ జిల్లాలో అత్యధికంగా ఐదు రోజుల పాటు (అక్టోబర్ 27 నుంచి 31 వరకు) సెలవులు ఇచ్చారు.3 రోజులు: కృష్ణా, బాపట్ల, గుంటూరు, అనకాపల్లి జిల్లాల్లో మూడు రోజులు (అక్టోబర్ 27, 28, 29) సెలవులు ప్రకటించారు.2 రోజులు: తూర్పు గోదావరి, అన్నమయ్య, కడప, ఏలూరు, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో రెండు రోజుల పాటు (అక్టోబర్ 27, 28) పాఠశాలలకు సెలవులు వర్తిస్తాయి.1 రోజు: పల్నాడు జిల్లాలో అక్టోబర్ 27న ఒక రోజు సెలవు ప్రకటించారు.తుపాను గమనాన్ని బట్టి, పరిస్థితులను సమీక్షించి అవసరమైతే సెలవులను పొడిగించే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు.తీవ్రరూపం దాల్చనున్న తుపాను



ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి ప్రస్తుతం తీవ్ర వాయుగుండంగా కొనసాగుతోంది. ఇది ఈ రాత్రికి గాని, రేపటికి గాని తుపానుగా మారుతుంది. ఇది మరింత బలపడి తీవ్ర తుపానుగా అక్టోబర్ 28 నాటికి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. తీరం దాటే సమయంలో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, సముద్రంలో 3 నుంచి 5 మీటర్ల ఎత్తున అలలు ఎగిసిపడతాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం సహాయక చర్యలకు సిద్ధమైంది. ప్రభావిత ప్రాంతాల్లో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను మోహరించారు. పునరావాస కేంద్రాలు, విద్యుత్ బ్యాకప్, వైద్య సదుపాయాలను సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో 24/7 కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు.

# రవితేజ 'మాస్ జాతర' సెన్సార్ పనులు పూర్తి

ఈ నెల 31న విడుదల కానున్న రవితేజ 'మాస్ జాతర' ప్రీమియర్స్ వేసేందుకు రంగం సిద్ధం చేస్తున్న చిత్ర బృందం యూ/ఏ సెన్సార్ సర్టిఫికెట్ పొందిన మాస్ జాతర రవితేజ కథానాయకుడిగా, భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర' విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించగా, సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలుగా వ్యవహరించారు.తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని యూ/ఏ సర్టిఫికెట్ పొందింది. ఈ విషయాన్ని ప్రకటిస్తూ చిత్ర బృందం నూతన పోస్టర్‌ను విడుదల చేసింది. "మాస్, ఫన్, యాక్షన్ అన్నీ ఒకే చోట! వినోదాత్మక మాస్ వేవ్‌ను థియేటర్లలో ఆస్వాదించండి" అంటూ పోస్టర్‌లో పేర్కొన్నారు. సినిమా నిడివి 160 నిమిషాలుగా నిర్ణయించబడగా, అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అదే రోజు ప్రీమియర్స్ ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీనికి సంబంధించిన అనుమతుల కోసం చిత్ర బృందం ప్రయత్నాలు చేస్తోంది. 'ధమాకా' చిత్రం తర్వాత రవితేజ – శ్రీలీల జంటగా నటించిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రవితేజ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. అంతేకాకుండా, 'మాస్ జాతర' ట్రైలర్‌ను అక్టోబర్ 27న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.




# ఓటీటీలో దూసుకుపోతున్న హారర్ థ్రిల్లర్

థియేటర్ల వైపు నుంచి సక్సెస్ టాక్ ఓటీటీ వైపు నుంచి మంచి రెస్పాన్స్ రికార్డు స్థాయిలో 10 కోట్ల స్ట్రీమింగ్ మినిట్స్ తమిళ .. మలయాళ .. కన్నడ భాషల్లో అందుబాటులోకి హారర్ థ్రిల్లర్ చిత్రాలను ఇష్టపడేవారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఈ తరహా సినిమాలను ఒంటరిగా చూడటానికి భయపడేవారు, స్నేహితులతోగానీ .. ఇతర కుటుంబ సభ్యులతోగాని చూడటానికి ఆసక్తిని చూపిస్తూ ఉంటారు. అలాంటి కంటెంట్ తో వచ్చిన సినిమానే 'కిష్కింధపురి'. బెల్లంకొండ శ్రీనివాస్ – అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన ఈ సినిమాకి, కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహించాడు. సెప్టెంబర్ 12న విడుదలైన ఈ సినిమా, థియేటర్స్ వైపు నుంచి మంచి వసూళ్లను రాబట్టింది. అలాంటి ఈ సినిమా, ఈ నెల 17వ తేదీ నుంచి 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. వారం రోజులలోనే ఈ సినిమా 10 కోట్ల స్ట్రీమింగ్ మినిట్స్ ను సొంతం చేసుకోవడం ఒక రికార్డుగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నిన్నటి నుంచి ఈ సినిమాకి, తమిళ .. మలయాళ .. కన్నడ ఆడియోను కూడా జోడించారు. దీంతో స్ట్రీమింగ్ మినిట్స్ మరింత దూకుడు చూపించడం ఖాయమనే చెప్పాలి. హైపర్ ఆది .. సుదర్శన్ .. తనికెళ్ల భరణి ముఖ్యమైన పాత్రలు పోషించిన ఈ సినిమాకి సాహు గారపాటి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాలో బెల్లంకొండ శ్రీనివాస్ – అనుపమ పరమేశ్వరన్ ఇద్దరూ రాఘవ – మైథిలి పాత్రలు పోషించారు. పాడుబడిన బంగ్లాలకు టూరిస్టులను తీసుకుని వెళ్లడం, దెయ్యాలు ఉన్నాయని నమ్మిస్తూ డబ్బులు వసూలు చేయడం చేస్తుంటారు. అలా ఒక బంగ్లాకు వెళ్లిన వాళ్లకి అక్కడ ఎలాంటి అనుభవం ఎదురవుతుంది? వాళ్ల జీవితాలు ఎలాంటి మలుపులు తిరుగుతాయి? అనేది కథ. ఈ మధ్య కాలంలో వచ్చిన అసలు సిసలు థ్రిల్లర్ గా ఈ సినిమా మార్కులు కొట్టేయడం విశేషం.




# 30 కోట్ల సినిమాకి ఓటీటీ రైట్స్ 25 కోట్లు !




ప్రదీప్ రంగనాథన్ నుంచి 'డ్యూడ్'కీలకమైన పాత్రలో మమితా బైజూ యూత్ ను ఆకట్టుకున్న కంటెంట్ 100 కోట్ల క్లబ్ లోకి చేరిన సినిమా నెట్ ఫ్లిక్స్ చేతికి ఓటీటీ హక్కులు ప్రదీప్ రంగనాథన్ కి యూత్ లో మంచి క్రేజ్ ఉంది. అందుకు కారణం ఆయన ఎంచుకునే కథలు .. పాత్రలు డిఫరెంట్ గా ఉండటమే అందుకు కారణం. ఆయన నుంచి వచ్చిన 'లవ్ టుడే' .. 'డ్రాగన్' సినిమాలు హిట్ కొట్టడం మరో కారణం. రీసెంటుగా ఆయన నుంచి వచ్చిన 'డ్యూడ్' సినిమా 100 కోట్ల క్లబ్ లోకి చేరిపోయి అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. ఈ సినిమాలో ఆయన జోడీగా మమితా బైజూ సందడి చేసింది. మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మించిన ఈ తమిళ సినిమా, ఈ నెల 17వ తేదీన థియేటర్లకు వచ్చింది. కీర్తీశ్వరన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను 30 కోట్ల బడ్జెట్ తో నిర్మించారు. శరత్ కుమార్ కీలకమైన పాత్రను పోషించిన ఈ సినిమా, ఓ మాదిరిగా ఆడొచ్చు అనే చాలామంది అనుకున్నారు. అలాంటి ఈ సినిమా ఇప్పుడు 100 కోట్ల క్లబ్ లోకి చేరిపోయింది. ఇక మరో విశేషం ఏమిటంటే, 30 కోట్ల బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమా ఓటీటీ హక్కులు 25 కోట్లు పలకడం. ఈ సినిమా ఓటీటీ హక్కులను 'నెట్ ఫ్లిక్స్' వారు దక్కించుకున్నారు. కథ విషయానికి వస్తే, హీరో తన మేనమామ కూతరును ప్రేమిస్తాడు .. పెళ్లి చేసుకోవాలని అనుకుంటాడు. అయితే ఆల్రెడీ ఆమె వేరొకరిని ప్రేమించినట్టుగా తెలుస్తుంది. అతని కారణంగా గర్భవతి అయిందని తెలుస్తుంది. అధికారికంగా వాళ్లిద్దరూ ఒకటయ్యేవరకూ, ఆమెను తాను పెళ్లి చేసుకోవలసి వస్తుంది. అప్పుడు అతను ఏం చేస్తాడు? అనేదే కథ.



# శ్రీదేవి 'శివగామి' పాత్రను వదులుకోవడంపై రమ్యకృష్ణ స్పందన

బాహుబలి' శివగామి పాత్రపై రమ్యకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు ఆ పాత్ర తొలుత శ్రీదేవి కోసం అనుకున్నారని తనకు తెలియదన్న నటి 'బాహుబలి'లో నటించడం తన అదృష్టమని వ్యాఖ్య రమ్యకృష్ణ శివగామిగా చేయడం డెస్టినీ అన్న నిర్మాత శోభు యార్లగడ్డ ఈ నెల 31న 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో సినిమా రీ-రిలీజ్ జగపతి బాబు టాక్ షోలో ఈ విషయాలు వెల్లడి తెలుగు సినిమా చరిత్రలో 'బాహుబలి'కి, అందులోని శివగామి పాత్రకు ప్రత్యేక స్థానం ఉంది. అయితే ఆ పవర్‌ఫుల్ పాత్రకు తొలుత దివంగత నటి శ్రీదేవిని తీసుకోవాలని అనుకున్నారు. కానీ, చివరికి ఆ పాత్రను రమ్యకృష్ణ చేయడం, శివగామికి ఆమె తప్ప మరెవ్వరూ సెట్ కారు అనేంతగా నటనా ప్రతిభను ప్రదర్శించడం తెలిసిందే. తాజాగా, ఇదే విషయంపై నటి రమ్యకృష్ణ స్పందించారు. నటుడు జగపతి బాబు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' అనే టాక్ షోలో పాల్గొన్న ఆమె, ఈ అంశంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో రమ్యకృష్ణ మాట్లాడుతూ, శ్రీదేవి తన అభిమాన నటి అని, ఆమె తనకు ఎంతో స్ఫూర్తి అని తెలిపారు. ఈ క్రమంలో జగపతి బాబు జోక్యం చేసుకుంటూ.. "శ్రీదేవి చేయాల్సిన శివగామి పాత్రను మీరు చేయడం ఎలా అనిపించింది?" అని ప్రశ్నించారు. దీనికి రమ్యకృష్ణ సమాధానమిస్తూ, "నిజానికి ఆ విషయం నాకు తెలియదు. 'బాహుబలి' చిత్రంలో భాగం కావడం నా అదృష్టం. జీవితంలో కొన్ని అద్భుతాలు జరుగుతాయి. నా విషయంలో ఈ సినిమా అలాంటిదే" అని వినమ్రంగా చెప్పుకొచ్చారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న 'బాహుబలి' నిర్మాత శోభు యార్లగడ్డ కూడా ఈ విషయంపై స్పందించారు. శివగామి పాత్రలో రమ్యకృష్ణ నటించడం అనేది ఒక డెస్టినీ అని, ఆ పాత్రలో ఆమెను తప్ప మరొకరిని ఊహించుకోలేమని స్పష్టం చేశారు. ఆయన మాటలు రమ్యకృష్ణ నటనకు దక్కిన గౌరవంగా నిలిచాయి. ప్రభాస్, రానా, అనుష్క, రమ్యకృష్ణ ప్రధాన పాత్రల్లో ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'బాహుబలి' రెండు భాగాలు ప్రపంచవ్యాప్తంగా ఘన విజయం సాధించాయి. ఇప్పుడు ఈ రెండు భాగాలను కలిపి రీ-ఎడిట్ చేసి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే సినిమాగా ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ నేపథ్యంలోనే చిత్ర యూనిట్ ప్రమోషన్లలో భాగంగా ఈ టాక్ షోలో పాల్గొంది. 'జీ 5' ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ప్రసారమవుతున్న ఈ షోలో నాగార్జున, నాని, కీర్తి సురేశ్ వంటి ప్రముఖులు కూడా గతంలో పాల్గొన్నారు.

# ప్రభాస్ 'ఫౌజీ' టైటిల్ ప్రకటనలో సంస్కృత శ్లోకాలు...

## ఎందుకో చెప్పిన దర్శకుడు హను రాఘవపూడి

ప్రభాస్, హను రాఘవపూడి సినిమాకు 'ఫౌజీ' టైటిల్ ఖరారు టైటిల్ ప్రకటనలో సంస్కృత శ్లోకాలపై వివరణ ఇచ్చిన దర్శకుడు ఇది పౌరాణిక చిత్రం కాదు, దేశభక్తి డ్రామా అని స్పష్టీకరణ భగవద్గీత నుంచి తాత్విక స్ఫూర్తి మాత్రమే తీసుకున్నామన్న హను బ్రిటిష్ కాలం నాటి కథాంశంతో భారీ స్థాయిలో సినిమా నిర్మాణం వచ్చే ఏడాది బహుళ భాషల్లో సినిమా విడుదల చేసేందుకు సన్నాహాలు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, 'సీతారామం' ఫేమ్ హను రాఘవపూడి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రానికి టైటిల్ ఖరారవడం తెలిసిందే. ఈ సినిమాకు 'ఫౌజీ' అనే శక్తివంతమైన పేరును ఖరారు చేసినట్లు చిత్రబృందం గురువారం నాడు అధికారికంగా ప్రకటించింది. అయితే, టైటిల్ ప్రకటనలో సంస్కృత శ్లోకాలను ఉపయోగించడంపై వస్తున్న ఊహాగానాలపై దర్శకుడు హను రాఘవపూడి స్పష్టతనిచ్చారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ, "మా యోధుడి కథకు మరింత గంభీరత, లోతైన అర్థం తీసుకురావాలనే ఉద్దేశంతోనే సంస్కృత శ్లోకాలను ఉద్దేశపూర్వకంగా ఉపయోగించాం. అయితే, ఇది పౌరాణిక చిత్రం కాదు. మేం భగవద్గీత నుంచి కేవలం తాత్విక స్ఫూర్తిని మాత్రమే తీసుకున్నాం. 'ఫౌజీ' అనేది బ్రిటిష్ కాలం నాటి సామాజిక-రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో సాగే ఒక శక్తివంతమైన దేశభక్తి డ్రామా. ఇందులో మానవ భావోద్వేగాలకు పెద్దపీట వేశాం. ఆనాటి సమస్యలు నేటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి" అని వివరించారు. 'సీతారామం' వంటి దృశ్యకావ్యంతో ఆకట్టుకున్న హను, ఈ సినిమాను కూడా భారీ స్థాయిలో, అద్భుతమైన విజువల్స్‌తో తెరకెక్కిస్తున్నారు. 'బాహుబలి' తర్వాత ప్రభాస్ మళ్లీ పూర్తిస్థాయి పీరియడ్ డ్రామాలో నటిస్తుండటంతో అభిమానుల్లో అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఈ చిత్రంలో ప్రభాస్.. విధి, భావోద్వేగం, సిద్ధాంతాల మధ్య నలిగిపోయే సంక్లిష్టమైన పాత్రలో కనిపించనున్నారని సమాచారం. 1940ల నేపథ్యంలో సాగే ఈ కాల్పనిక చారిత్రక కథలో ప్రభాస్ సరసన ఇమాన్వి కథానాయికగా నటిస్తోంది. వీరితో పాటు అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, భానుచందర్, జయప్రద వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'సీతారామం' బ్లాక్‌బస్టర్‌కు సంగీతం అందించిన విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రానికీ స్వరాలు సమకూరుస్తుండటం విశేషం. సుదీప్ ఛటర్జీ సినిమాటోగ్రఫీ, కృష్ణకాంత్ సాహిత్యం అందిస్తున్నారు. శీతల్ శర్మ కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. 'ఫౌజీ' చిత్రాన్ని వచ్చే ఏడాది బహుళ భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# వర్షం దెబ్బకు మ్యాచ్ రద్దు.. భారత్, బంగ్లాదేశ్‌కు చెరొక పాయింట్




ప్రపంచ కప్‌లో చివరి లీగ్ మ్యాచ్ సైతం వర్షార్పణం అయింది. డీవై పాటిల్ స్టేడియంలో వరుణుడి దోబూచులాటతో.. పలు అంతరాయాల నడమ కొనసాగిన భారత్, బంగ్లాదేశ్ మ్యాచ్ చివరకు రద్దయ్యింది. టీమిండియా ఇన్నింగ్స్‌లో 8.4 ఓవర్లు పూర్తికాగానే మళ్లీ వర్షం కురవడం మొదలైంది. అప్పటికి 57-0తో పటిష్టంగా ఉన్న భారత జట్టు విజయానికి చేరువైంది. కానీ.. వర్షం తగ్గే సూచనలు కనిపించకపోవడంతో ఆటను రద్దు చేసి చెరొక పాయింట్ కేటాయించారు. సెమీస్‌కు ముందు విజయంతో ఆత్మవిశ్వాసం కూడగట్టుకోవాలనుకున్న భారత్‌కు వర్షం షాకిచ్చింది. టాస్‌కు ముందే వచ్చేసి మ్యాచ్ గమనంపై సందేహాలు రేకెత్తించిన వరుణుడు బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌కు రెండు దఫాలు అడ్డుపడ్డాడు. దాంతో.. 27 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో రాధా యాదవ్ (3-30), శ్రీచరణి(2-23)లు తిప్పేయగా బంగ్లాదేశ్ 119కే పరిమితమైంది. అనంతరం డక్‌వర్త్ లూయిస్ ప్రకారం భారత జట్టు లక్ష్యాన్ని 126గా నిర్ణయించారు.

## భారత ఓపెనర్ల జోరుకు అడ్డుపడిన వాన.. స్కోర్ ఎంతంటే..?

డీవై పాటిల్ స్టేడియంలో వర్షం దోబూచులాడుతోంది. ఇప్పటికే బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌కు రెండు దఫాలు అంతరాయం కలిగించిన వాన.. ఇప్పుడు భారత బ్యాటర్ల ఉత్సాహంపై నీల్లు చల్లింది. స్వల్ప ఛేదనలో దంచేస్తున్న భారత ఓపెనర్ల జోరుకు బ్రేకులు వేస్తూ.. స్టేడియంలో నీళ్లు కుమ్మరిస్తున్నాడు వరుణుడు. 9వ ఓవర్ మధ్యలోనే వాన అందుకోవడంతో అంపైర్లు ఆటను నిలిపివేశారు. అప్పటికి టీమిండియా స్కోర్.. 57-0. ఆట నిలిచే సరికి ఓపెనర్లు స్మృతి మంధాన(34 నాటౌట్), అమన్‌జోత్ కౌర్(15 నాటౌట్)లు అజేయంగా క్రీజులో ఉన్నారు. ఇంకా భారత జట్టు విజయానికి 69 పరుగులు కావాలంతే.డక్‌వర్త్ లూయిస్ ప్రకారం భారత జట్టు లక్ష్యాన్ని 126గా నిర్ణయించారు. స్వల్ప ఛేదనలో తొలి రెండు ఓవర్లలో ఆరు పరుగులే వచ్చాయి. అయితే.. నాలుగో ఓవర్లో గేర్ మార్చిన స్మృతి మంధాన(34 నాటౌట్) బంగ్లా స్పిన్నర్ నిశితా అక్తర్‌కు చుక్కలు చూపించింది. ఫ్రంట్‌పుట్, బ్యాక్‌పుట్ షాట్లు ఆడిన తను ఏకంగా నాలుగు ఫోర్లతో రెచ్చిపోయింది.



## గాయపడిన స్టార్ ఓపెనర్.. మంధాన జోడీగా అమన్‌జోత్..!




: వరల్డ్ కప్‌లో చివరి లీగ్ మ్యాచ్‌లో విజయంపై కన్నేసిన భారత జట్టుకు భారీ షాక్. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ ప్రతీకా రావల్ గాయంతో మైదానం వీడింది. ఫీల్డింగ్ చేస్తూ.. బౌండరీ లైన్ వద్ద బంతిని ఆపే క్రమంలో తను గాయపడింది. ఎడమ కాలి మడిమ మడతపడంతో నొప్పిని భరించలేకపోయింది ప్రతీక. నడవడానికి ఇబ్బంది పడిన ఆమెను సహచరులు డ్రెస్సింగ్ రూమ్‌కు తీసుకెళ్లారు. అయితే.. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ముగిసినా బ్యాటింగ్‌కు రాలేదు. దాంతో.. స్మృతిమంధానతో కలిసి అమన్ జోత్ కౌర్ ఇన్నింగ్స్ ఆరంభిఒచింది. వర్షం అంతరాయంతో 27 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో కీలక వికెట్లు పడినా శోభన మోస్త్రే (26) కీలక ఇన్నింగ్స్ ఆడింది. రాధా యాదవ్ వేసిన 21వ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన శోభన.. చివరి బంతిని మిడాఫ్‌లో బలంగా కొట్టింది. బౌండరీ వెళ్లకుండా బంతిని ఆపబోయిన ప్రతీక.. కొంచెం ముందుకు వెళ్లింది. తిరిగి వెనక్కి వచ్చే క్రమంలోషూ స్పైక్స్ గడ్డిలో ఇరుక్కోవడంతో.. ఆమె ఎడమ కాలిపాదం మడత పడింది.

## హడలెత్తించిన రాధ, చరణి.. 120లోపే పరిమితమైన బంగ్లాదేశ్

మహిళల ప్రపంచకప్ చివరి లీగ్ మ్యాచ్‌లో భారత బౌలర్లు తడాఖా చూపించారు. డీవై పాటిల్ స్టేడియంలో వర్షం అంతరాయాల నడుమ 27 ఓవర్లకు కుదించిన పోరులో.. బంగ్లాదేశ్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. స్పిన్నర్ రాధా యాదవ్ (3-30), శ్రీ చరణి(2-23)లు తిప్పేశారు. వీరిద్దరూ మిడిల్ ఓవర్లలో వికెట్ల వేటకు తెరతీయగా.. బంగ్లాదేశ్ 119 పరుగులకే పరిమితమైంది. బంగ్లా జట్టులో షర్మీన్ అక్తర్(36) టాప్ స్కోరర్‌గా నిలిచింది.మహిళల ప్రపంచకప్ చివరి మ్యాచ్‌లో విజయంపై కన్నేసిన భారత జట్టు ఆ దిశగా ఓ అడుగు వేసింది. న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన డీవపై పాటిల్ మైదానంలో బంగ్లాదేశ్‌ను స్వల్ప స్కోర్‌కే పరిమితం చేసింది. పేసర్ రేణుకా సింగ్ తొలి ఓవర్లోనే బంగ్లాదేశ్‌కు షాకిస్తూ.. ఓపెనర్ సుమైయా అక్తర్(2)ను ఔట్ చేసింది. ఆ తర్వాత.. రుబియా హైదర్(13), షర్మీన్ అక్తర్(36) ఆచితూచి ఆడి స్కోర్ 30 దాటించారు. అయితే.. రేణుక వేసిన 9వ ఓవర్ చివరి బంతికి రుబియా స్లిప్‌లో షాట్ ఆడగా.. శ్రీచరణి క్యాచ్ నేలపాలు చేసింది. కానీ, ఆ తర్వాతి ఓవర్లో దీప్తి శర్మ ఔట్ చేసింది. దాంతో.. 34 వద్దే బంగ్లాదేశ్ రెండో వికెట్ కోల్పోయింది.



## ఆస్ట్రేలియాపై రికార్డుల మోత.. ఇక సెలవంటూ రోహిత్ భావోద్వేగ పోస్ట్..!

డేంజరస్ ఓపెనర్లలో ఒకడైన రోహిత్ శర్మ తన ఫామ్‌పై నెలకొన్న సందేహాల్ని పటాపంచలు చేశాడు. ఆస్ట్రేలియా పర్యటనే ఇక ఆఖరు అని కోడైకూసిన విమర్శకులకు చెక్ పెడుతూ ఖతర్నాక్ ఇన్సింగ్స్‌లతో అభిమానులను అలరించాడు. ఆసీస్ గడ్డపై వన్డేల్లో అత్యధిక శతకాలతో తన పర్యటనను ముగించాడీ హిట్‌మ్యాన్. సిడ్నీ రికార్డు బ్రేకింగ్ సెంచరీతో వన్డే వరల్డ్ కప్ ఆడేందుకు తాను సిద్ధమేనని చెప్పకనే చెప్పాడతడు. సిరీస్ ముగియడంతో.. బరువైన హృదయంతో కంగారూ దేశాన్ని వీడాడు రోహిత్. ఆదివారం సిడ్నీ విమానాశ్రయంలో దిగిన ఫొటోను అతడు అభిమానులతో పంచుకున్నాడు.వన్డే కెప్టెన్సీ కోల్పోయిన రోహిత్ శర్మ.. ఆటగాడిగా రెచ్చిపోయాడు. ఇదివరకూ సారథిగా ఉన్న భారం తొలగిపోవడంతో స్వేచ్ఛగా, మరింత దూకుడగా ఆడాడు. పెర్త్‌లో త్వరగానే ఔటైనా.. ఐ ఆడిలైడ్‌లో క్రీజులో నిలబడి ఆస్ట్రేలియా పేస ద్వయం మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్‌లను సమర్థంగా ఎదుర్కొన్నాడు. ఆ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్‌తో కలిసి సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన అతడు.. సిడ్నీలో వీరవిహారం చేశాడు. తనకెంతో ఇష్టమైన స్టేడియంలో దంచేసిన హిగ్‌మ్యాన్ శతకంతో ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించాడు.







# ప్రపంచ కప్‌తో వన్డేలకు వీడ్కోలు.. న్యూజిలాండ్ దిగ్గజానికి 'గార్డ్ ఆఫ్ ఆనర్'..!





మహిళల వన్డే ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్ ప్రయాణం ముగిసింది. ఫేవరెట్‌గా టోర్నీలో అడుగపెట్టిన వైట్ ఫెర్న్స్ లీగ్ దశలో ఓటమితో ఇంటిదారి పట్టింది. టీమిండియా చేతిలో ఓడిన తర్వాత సెమీస్ చేరలేకపోయామనే బాధ ఆ జట్టు సభ్యుల్లో స్పష్టంగా కనిపించింది. కానీ, ఆదివారం ఇంగ్లండ్ దెబ్బకు ఆ జట్టుకు దారుణ పరాజయం ఎదురైంది. కానీ, అంతకంటే మరొక విషయం కివీస్ క్రికెటర్లను ఎంతగానో బాధిస్తోంది. అదేంటంటే.. ఇన్నాళ్లు తమను నడిపించిన.. పెద్దక్కలా వ్యవహరిస్తూ వచ్చిన కెప్టెన్ సోఫీ డెవెనె (%ాశీజూష్ట్రఱవ ణవఙఱఅవ%) కెరీర్ ముగించనుంది.ప్రపంచకప్ ఆరంభానికి ముందే దేశం తరఫున నేను ఆడబోయే చివరి టోర్నీ ఇదే అని ఈ ఆల్‌రౌండర్ వెల్లడించింది. నిరుడు న్యూజిలాండ్‌ను తొలిసారి టీ20 వరల్డ్ కప్ విజేతగా నిలిపిన ఆమె వన్డే వరల్డ్ కప్‌ను ముద్దాడాలనుకుంది. కానీ, అమె ఈసారి టీమ్‌తో అద్భుతం చేయలేకపోయింది. ఫలితంగా.. ఏడు మ్యాచుల్లో ఒకేఒక విజయంతో సెమీస్ అవకాశం చేజార్చుకుంది.